ప్రజాశక్తి
శనివారం 4 జనవరి 2025 8 పేజీలు
ప్రకాశం బాపట్ల

సమావేశంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్

హామీలపై ఆచీతూచీ అడుగులు

- కేంద్రం నిధులు ఇచ్చినప్పుడే 'అన్నదాత సుఖీభవ'
- జూన్‌లోగా 'తల్లికి వందనం' అమలు చేయాలని నిర్ణయం
- కొత్తగా పెన్షన్, రేషన్ దరఖాస్తుల స్వీకరణపై ఇంకా సందిగ్ధం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై చర్చ సాగింది. పథకాల అమలుపై ఆచీతూచీ అడుగులు వేయాల్సి వస్తోంది. వేగం కనిపించడం లేదు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాల్లో త్వరితగతి లేదన్న చర్చ సాగుతోంది. చేద్దాం.. చూద్దామన్న ధోరణే కనిపిస్తోంది. మేనిఫెస్టోలో అంశాలతో పాటు జిల్లాల్లో ఇచ్చిన హామీల పైనా స్పష్టత లేదు. జిల్లా పునర్విభజన హామీని కూడా పక్కన పెట్టేశారు. ఇప్పటికే ఆరు నెలలు గడిచింది. కొత్త సంవత్సరం వచ్చింది. క్యాలెండర్‌లో ఏడాది కూడా మారిపోయింది. ఇప్పటికే ఎన్నికల హామీలపై ప్రతిపక్షాలు కూడా స్పందిస్తున్నాయి. అమలు చేయాలని కోరుతున్నాయి. ఇంకెన్నాళ్లు మాటలతో కాలం గడుపుతారనే చర్చను తెరపైకి తెస్తున్నాయి. ఆర్థిక పరిస్థితులు కారణంగా చూపి ఇప్పటి వరకూ సూపర్‌సిక్స్ పథకాలను అమలులోకి తేలేకపోయారు. ఏడాదికి మూడు సిలిండర్లు మాత్రమే దీపావళి నుంచి అమలులోకి తెచ్చారు. మిగతా వాటిపై ఇప్పటికీ స్పష్టత లేదు. లబ్ధిదారులు ఎంత మంది ఉన్నారనేదీ తేలాల్సిఉంది. మంత్రివర్గ సమావేశంలో వచ్చే జూన్ నాటికి తల్లికి వందనం అమలు చేయాలని నిర్ణయించారు. ప్రతి విద్యార్థికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.15 వేలు ఇస్తారు. గత ప్రభుత్వం 'అమ్మ ఒడి' పేరుతో ఈ పథకాన్ని ఆరంభించింది. ఇప్పుడు పేరు మార్చారు. ఎన్ని వడపోతలు పోస్తారనేదీ చూడాలి. గత ప్రభుత్వ హయాంలో ఆఖరులో చాలా మందికి ఎగ్గొట్టారు. కారణం తెలియకుండానే ఆపేశారు. గతంలో ఇంటికొకరికే అమలులో ఉండగా ఇప్పుడు ప్రతి విద్యార్థికీ ప్రకటించారు. గతం కన్నా ఖర్చు రెట్టింపు కానుంది. ఎంతమంది పిల్లలుంటే అంతమందికి ఇవ్వనున్నారు. ఇక రైతులకు పెట్టుబడికి సాయం అందించే అన్నదాత సుఖీభవ పేరుతో రూ.20 వేలు ఇవ్వాలని ప్రకటించారు. కేంద్రం ఇచ్చే నిధులతో దీన్ని ముడిపెట్టారు. కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్ పథకం కింద ఎప్పుడు నిధులు ఇస్తే అప్పుడు అమలు చేయాలని నిర్ణయించారు. గతంలో ఈ పథకం కింద కేంద్రం రూ.6 వేలు ఇస్తుండగా దాన్ని ఇప్పుడు రూ.10 వేలకు పెంచింది. దానికి సమానంగా రాష్ట్రం కూడా రూ.పది వేలు కలిపి రూ.20 వేలు ఇవ్వనుంది. ఇవి కూడా దశలవారీగా ఇవ్వడంతో రైతులకు పెద్దగా అక్కరకు రావడం లేదనే విమర్శలున్నాయి. కేంద్రంతో ముడిపెట్టారు. దీనిపై సందిగ్ధమే నెలకొంది. జిల్లాలో 4.78 లక్షల మంది రైతులు భూ యజమానులుగా ▶ 2లో

ఇనాం, ఎస్టేట్ భూములు

సాగు చేసే రైతులకు పట్టాలివ్వాలి

భూ సమస్యలను సీసీఎల్‌ఏ అధికారులకు వివరించిన మంత్రి గొట్టిపాటి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఇనాం, ఎస్టేట్ భూములకు సంబంధించి సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలివ్వాలని అధికారులను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కోరారు. శుక్రవారం విజయవాడలో జరిగిన రీజనల్ రెవెన్యూ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్‌లో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. తన సొంత నియోజకవర్గమైన అద్దంకి నియోజకవర్గంలో నెలకొన్న కీలక భూ సమస్యలను మంత్రి గొట్టిపాటి రవికుమార్ సదస్సులో పాల్గొన్న అధికారుల దష్టికి తీసుకొచ్చారు. జె.పంగులూరు మండలం, అలవలపాడు గ్రామానికి చెందిన సుమారు 25 మంది రైతులు తమ పట్టాల కోసం నేటికీ అధికారుల చుట్టూ తిరుగుతున్నారని, తక్షణమే వారి సమస్యను పరిశీలించి, పరిష్కరించాలని ఆదేశించారు. దీనిపై స్పందించిన జాయింట్ కలెక్టర్ 25 మంది రైతులకు లింక్ డాక్యుమెంట్లు లేని కారణంగా పట్టా ఇవ్వలేకపోతున్నామని మంత్రి దష్టికి తీసుకొచ్చారు. త్వరలోనే ఈ సమస్యపై హియరింగ్ నిర్వహించి పట్టాలు మంజూరు చేస్తామని తెలిపారు. దీనిపై రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పందిస్తూ వీలైనంత త్వరగా లబ్ధిదారులకు పట్టాలు అందించేలా చర్యలు తీసుకోవాలని ▶ 2లో

సావిత్రిభాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే

- ఆమె జయంతిని బాలికా అక్షరాస్యతా దినోత్సవంగా ప్రకటించాలి
- కెవిపిఎస్ సదస్సులో వక్తలు

8లో ▲

మత సామరస్యం వెల్లివిరియాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు

మాట్లాడుతున్న మాబు

ప్రజాశక్తి-పామూరు

హిందూ, ముస్లిం, క్రైస్తవులు ఎవరైనా భరతమాత ముద్దుబిడ్డలేనని, స్వేచ్ఛ, సమానత్వంతో ప్రగతి బాటలో ముందడుగు వేయాలని, దేశంలో మత సామరస్యం వెల్లివిరియాలని సిపిఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు అన్నారు. పామూరులోని ఇరువురు రోడ్డులో ఉన్న పెద్ద మసీదు సెంటర్లో 'మనమంతా భారతీయులం' అని నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ శుక్రవారం కరపత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాబు మాట్లాడుతూ ఏ పార్టీలైనా మతాలను రాజకీయాల్లోకి తీసుకురాకూడదని అన్నారు. భారతదేశంలో స్వేచ్ఛ, సమానత్వం ప్రజల మధ్య నెలకొన్నప్పుడే అభివద్ధి ఉంటుందని తెలిపారు. దేశ ప్రజల ఐక్యత కోసం సిపిఎం శక్తివంచన లేకుండా పాటుపడుతోందన్నారు. భారత రాజ్యాంగాన్ని అవమానపరుస్తున్న ▶ 2లో

శనగ రైతులకు

రూ.6 కోట్ల టోకరా.!

- రైతులను నమ్మించి మోసం చేసిన శీతల గిడ్డంగి ఉద్యోగి
- మంత్రుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం శూన్యం

తహశీల్దార్‌కు అర్జీ ఇస్తున్న రైతులు

ప్రజాశక్తి-యద్దనపూడి, బాపట్ల జిల్లా

శీతల గిడ్డంగిలో పనిచేస్తున్న ఉద్యోగి ఒకరు బాపట్ల, పల్నాడు జిల్లాలకు చెందిన శనగ రైతులను నమ్మించి సుమారుగా రూ.6 కోట్ల మేర మోసగించిన వైనం వెలుగు చూసింది. రైతుల కథనం మేరకు.. చిలకలూరిపేట సమీపంలో జాతీయ రహదారి పక్కన ఉన్న శీతల గిడ్డంగిలో పనిచేస్తున్న గోగుల నాగరాజు అనే ఉద్యోగి దీర్ఘకాలంగా అక్కడ పని చేస్తూ రైతులతో పరిచయాలు పెంచుకున్నాడు. మధ్యవర్తిగా ఉంటూ శనగల కొనుగోళ్లు జరుపుతూ వచ్చాడు. గత సీజన్‌లో శనగలు పండించిన రైతులు చిలకలూరిపేట వద్ద ఉన్న శీతల గిడ్డంగుల్లో తమ శనగలను నిల్వ చేసుకున్నారు. రైతులతో తనకున్న పరిచయాల మేరకు సదరు ఉద్యోగి గత మూడు నెలల క్రితం మార్టూరు, యద్దనపూడి, పర్చూరు, చిలకలూరిపేట, పెదనందిపాడు మండలాలకు చెందిన రైతుల నుంచి శనగలు కొనుగోలు చేశాడు. 15 రోజుల్లో రైతులకు నగదు చెల్లించే ఒప్పందంపై శనగలు తీసుకెళ్లాడు. నెలలు గడుస్తున్నా సదరు ఉద్యోగి రైతులకు నగదు చెల్లించకపోవడంతో

రైతులు ఆరా తీయగా తమ నుంచి శనగలు తీసుకెళ్లిన నాలుగు రోజుల్లోనే వాటిని పప్పుమిల్లర్లకు అమ్మి సొమ్ము చేసుకున్నట్లు తెలిసింది. శనగలు అమ్మిన నగదును తమ బంధువుల వద్ద ఉంచి తాను కుటుంబంతో సహా పరారయ్యాడు. రైతులు జరిపిన పరిశీలనలో యద్దనపూడిలో ▶ 2లో

శామ్యూల్ భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

సిఐటియు బాపట్ల పట్టణ కార్యదర్శి శామ్యూల్ మృతి

నివాళులర్పించిన సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు

4లో ▲

నిరుపయోగంగా ఆటవస్తువులు

ఇంతవరకు విద్యార్థులకు ఉపయోగించని వైనం

ఆటవస్తువులను పరిశీలిస్తున్న సామాజిక తనిఖీ బృందం

ప్రజాశక్తి-కొండపి

కొండపిలోని అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఉపయోగించాల్సిన ఆటవస్తువులు ఉపయోగించక పోవడంతో నిరుపయోగంగా బీరువాలో మగ్గుతున్నాయి. శుక్రవారం స్థానిక అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలను సామాజిక బృందం తనిఖీ నిర్వహించారు. తనిఖీ బృందం వారు ప్రభుత్వం నుంచి విద్యార్థులకు అందించిన పలురకాల ఆట వస్తువులు పరిశీలించారు. విద్యార్థులకు ఆటలకు ఉపయోగించాల్సిన వాలీబాల్, బ్యాట్మెంట్ బ్యాట్లు, రింగుబాల్, వాటికి సంబంధించిన నెట్లు, విద్యార్థులకు అందించాల్సిన బూట్లు, క్రికెట్ కిట్లు తదితర వాటిని విద్యార్థులకు అందించకపోవడం వలన అవి నిరుపయోగంగా మారి శిథిలావస్థలకు చేరాయి. విద్యార్థులకు శారీరక దృఢత్వం కోసం పిఇటిని ఏర్పాటు చేసి విద్యార్థులకు అన్ని రకాల ఆటలు ఆడించాల్సి ఉండగా వారు పట్టించుకోకపోవడంతో ప్రభుత్వం నుంచి వచ్చిన ఆటవస్తువులు మూలన పడిపోయిఉన్నాయి. విలువైన ఈ వస్తువులు పనికిరాకుండా పోవడానికి సంబంధిత ఉపాధ్యాయురాలు కారణమని స్పష్టంగా తెలుస్తోంది.

హామీలపై ఆచితూచి అడుగులు

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నారు. వీరంతా ఈ పథకం కిందకు రానున్నారు. ఇంకా ప్రతి మహిళకు నెలకు రూ.1500, నిరుద్యోగభృతి, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం వంటి హామీలు మిగిలే ఉన్నాయి. వీటి అమలుకు గడువులు రాలేదు. ఇంకా నిర్ణయాలే తీసుకోలేదు. ఇక జిల్లాకు సంబంధించిన కీలక అంశాలు మంత్రివర్గ సమావేశాల్లో చర్చకు రావడం లేదు. వెలిగొండకు నిధులు, మార్కాపురం జిల్లా ఏర్పాటు, జిల్లా డెయిరీ పునరుద్ధరణ వంటివి ఉన్నాయి. ఒంగోలు-కర్నూలు రహదారి నాలుగు వరుసలకు విస్తరణ పెండింగ్‌లోనే ఉంది. లోకేష్ పాదయాత్రలోనూ అనేక హామీలు ఇచ్చారు. వీటిపై అసలు చర్చే లేదు. కనిగిరి, దొనకొండ పారిశ్రామిక వాడలపైనా స్పష్టత లేదు. అన్నిటికన్నా జిల్లాలో వెలిగొండ ప్రాజెక్టు కీలకం. భారీగా నిధులు కావాలి. అందుకే రెండేళ్లకు నెట్టారు. ఈ లోగా జరగాల్సిన వాటిపై దృష్టి సారించాలి. ప్యాకేజీలు ఇచ్చి నిర్వాసితులను తరలించాలి. ఆ ప్రక్రియ కూడా నిధుల్లేకనే నిలిచిపోయింది. దీనిపై జిల్లా నేతలూ మౌనంగా ఉన్నారు. సాధారణ పాలనే సాగుతోంది. ఆర్థిక పరమైన నిర్ణయాలు కనిపించడం లేదు. నియోజకవర్గాల్లో ఏ పనులు చేపట్టాలన్నా నిధుల్లేవు. ఇక కొత్తగా రేషన్‌కార్డు, పెన్షన్లకు దరఖాస్తులు కూడా స్వీకరించడం లేదు. మరోవైపు బోగస్ పేరుతో పెన్షన్ల కోత ప్రక్రియ నడుస్తోంది. కొత్తగా వివిధ పథకాలకు దరఖాస్తు చేసుకునే అవకాశం కోసం పేదలు ఎదురుచూస్తున్నారు.

శనగ రైతులకు రూ.6 కోట్ల టోకరా!

(మొదటిపేజీ తరువాయి)

ఒక రైతు రూ.22 లక్షల సరుకు అమ్మగా, కేవలం రూ.8 లక్షలు చెల్లించి రూ.14 లక్షలకు పైగా ఎగ్గొట్టాడు. సొసైటీ మాజీ అధ్యక్షుడికి రూ.9 లక్షలు, అదే గ్రామానికి చెందిన నలుగురు రైతులకు రూ.13 లక్షలు ఇవ్వాల్సి ఉంది. పూనూరులోని ఒక్క రైతు నుంచే రూ.18 లక్షల సరకు సేకరించాడు.

కొందరు రైతులకు అసలు తెలియకుండానే శీతల గిడ్డంగిలో ఉన్న శనగలు అమ్మి.. సొమ్ము చేసుకున్నట్లు రైతులు చెబుతున్నారు. సదరు ఉద్యోగి నాగరాజు చేతిలో మోసపోయిన రైతులు ఒక్కొక్కరుగా బయటకు వచ్చి పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదు చేస్తున్నారు. బాపట్ల, పల్నాడు జిల్లాలకు చెందిన ఎమిమిది మండలాల్లో సుమారు 70 మంది రైతులకు రూ.6 కోట్ల మేర నాగరాజు మోసగించినట్లు తెలుస్తోంది.

మంత్రుల దృష్టికి సమస్య..

శీతల గిడ్డంగి ఉద్యోగి చేతిలో తాము మోసపోయామని గ్రహించిన రైతులు న్యాయం చేయాలంటూ మంత్రులు గొట్టిపాటి రవికుమార్, నారా లోకేష్ తదితర నేతల దృష్టికి తమ సమస్యను తీసుకెళ్లారు. కానీ ఎలాంటి ఫలితం లేకపోవడంతో బాధిత రైతులు రైతుసంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ తదితరుల దృష్టికి తీసుకెళ్లారు. రైతుసంఘం నేతల నేతృత్వంలో పోరాటానికి సిద్ధమవుతున్నారు.

తహశీల్దార్‌కు రైతుల వినతి

కోల్డ్‌స్టోరేజీలో గుమస్తాగా పనిచేసే చిలకలూరిపేటకు చెందిన గోగుల నాగరాజు అనే వ్యక్తికి తమ శనగలు అమ్మి మోసపోయామని యద్దనపూడి మండలంలోని యద్దనపూడి, గన్నవరం, చింతపల్లిపాడు, పూనూరు గ్రామాలకు చెందిన శనగ రైతులు యద్దనపూడి తహశీల్దార్ రవికుమార్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అతని వద్ద నుండి డబ్బులు ఇప్పించాలని కోరారు. రైతులకు మద్దతుగా సిఐటియు బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల హనుమంతరావు మాట్లాడుతూ నాగరాజు పది రోజులలో డబ్బులు ఇస్తానని రైతులకు చెప్పి.. శనగలు తీసుకొని పప్పుమిల్లర్లకు అమ్ముకొని వారి వద్ద నుండి రెండో రోజు డబ్బులు తీసుకొని రైతులకు చెల్లించకుండా మోసం చేశాడని చెప్పారు. రైతులు మార్టూరు, యద్దనపూడి, చిలకలూరిపేట పోలీస్‌స్టేషన్లలో కేసు పెట్టారని తెలిపారు. అర్జీ ఇచ్చిన వారిలో పెరవలి శ్రీనివాసరావు, గొట్టిపాటి వెంకటరావు, కార్లపూడి సుబ్బారావు, పత్తిపాటి శ్రీనివాసరావు, హనుమంతరావు, ఎ.శ్రీనివాసరావు ఉన్నారు.

ఆక్రమణదారులకు సచివాలయ సిబ్బంది నోటీసులు

ప్రజాశక్తి-గిద్దలూరు: పట్టణంలోని కాశినాయన కుంట ఆక్రమణదారులకు శుక్రవారం సాయంత్రం సచివాలయ సిబ్బంది నోటీసులు జారీ చేశారు. పట్టణంలోని కాశినాయన కుంట ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు పలువురు ఫిర్యాదు చేయడంతో స్పందించిన జిల్లా కలెక్టర్ మార్కాపురం సబ్ కలెక్టర్, మార్కాపురం డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్, గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్‌తో కలిపి త్రీమెన్ కమిటీని నియమించారు. త్రీమెన్ కమిటీ విచారణలో కాశినాయన కుంట ఎంతమేర ఆక్రమణకు గురైందో విచారణ చేసి, అనంతరం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కాశినాయన కుంటలోని ఆక్రమణలు తొలగించాలని నోటీసులు అందజేశారు.

మాజీ మంత్రి సురేష్‌పై భూకబ్జా ఆరోపణలు

ప్రజాశక్తి-మార్కాపురం

వైసిపి నేత, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తమ భూమిని కబ్జా చేశారని మార్కాపురం మండలంలోని దరిమడుగు గ్రామానికి చెందిన బట్టగిరి వెంకటరంగారెడ్డి, బట్టగిరి రామాంజనేయరెడ్డి ఫిర్యాదు చేశారు. అమరావతిలోని జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన జనవాణిలో ఈ మేరకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఇడుపూరు ఇలాఖాలోని దరిమడుగు గ్రామం పరిధిలో సర్వే నెంబరు 841లో మూడు ఎకరాల భూమిని అక్రమ పద్ధతిలో కబ్జా చేశారన్నారు. మొన్నటి వరకు అధికారాన్ని అడ్డుపెట్టుకుని తమను కాలు మోపనీయలేదన్నారు. తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

మత సామరస్యం వెల్లివిరియాలి

(మొదటిపేజీ తరువాయి)

వారికి ప్రజలే గుణపాఠం చెబుతారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల మధ్య మతాల పేరుతో చిచ్చుపెట్టి రెచ్చగొడుతోందని, ఈ విషయం మేధావులు, విద్యావంతులు గమనించాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు సయ్యద్ హనీఫ్, ఎస్కే పీరా, ఆవాజ్ నాయకులు సయ్యద్ గౌస్‌బాషా, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సాగు చేసే రైతులకు పట్టాలివ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

సూచించారు.

సంతమాగులూరు మండలం గోపాలపురం గ్రామంలో సుమారు 10,500 ఎకరాలకు సంబంధించి సర్వే పూర్తి అయ్యిందని, రైతులకు పట్టాలు ఇవ్వడం పెండింగ్ ఉందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ సదస్సులో పేర్కొన్నారు. దీనిపై కూడా అధికారులు దృష్టి సారించాలని కోరారు. దీనిపై స్పందించిన అధికారులు లింక్ డాక్యుమెంట్లు లేని కారణంగా ఇంకా సెటిల్మెంట్ కాలేదని పేర్కొన్నారు. అలానే లక్కవరంలోని ఎస్టేట్ భూముల సమస్యలపై కూడా అధికారులు దృష్టి పెట్టాలని కోరారు. వీటితో పాటు అద్దంకి మున్సిపాల్టీలో ఏళ్ల తరబడి ఇళ్లు కట్టుకొని నివసిస్తున్న వారి స్థలాలను క్రమబద్ధీకరించాలని మంత్రి పేర్కొన్నారు.

CHANGE OF NAME

I, SIGHAKOLLI RADHIKARANI w/o.SIGHAKOLLI THRINADH(Old Name) Resident of 2-25, Main Road, Santhanuthalapadu, Prakasam District, Andhra Pradesh, I Have changed my Surname as SANKA RADHIKARANI w/o. SIGHAKOLLI THRINADH(New Name) Hence after my name is know as SANKA RADHIKARANI w/o. SIGHAKOLLI THRINADH(New Name)

శ్రీయుత ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No.184/2021

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం శాఖ, ఒంగోలు తరపున బ్రాంచ్ మేనేజర్ ... వాది

VS

నెల్లూరు బాలాజీ సింగ్ ... ప్రతివాది

నోటీసు

టు:
నెల్లూరు బాలాజీ సింగ్, తండ్రి : రఘురాం సింగ్, డోర్ నెం.16-1-28/2, బొందిలి వీధి, బండ్లమిట్ట, ఒంగోలు.

పై నెంబరు దావాలో కోర్టు ద్వారా మీకు సమన్లు పంపగా, సదరు సమన్లు జారీ కానందున, శ్రీయుత కోర్టువారు ఈ ప్రకటన ద్వారా మీకు సమన్లు జారీచేయు నిమిత్తం సదరు దావాను **తే.12.02.2025**దీకి వాయిదా వేసినారు. కావున, సదరు తేదీన పై తెల్పిన కోర్టునందు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా ప్లీడరు ద్వారా గాని హాజరై అభ్యంతరములు ఉన్న యెడల తెలియపరచగలరు. లేని యెడల, కోర్టు వారు పై నంబరు దావాను మీ పరోక్షమున తీర్మానించెదరని తెలియజేయడమైనది.

ఇట్లు,
పసుమర్తి శ్రీధర్ (M.B.A., B.L.)
న్యాయవాది, ఒంగోలు
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No : 67/2024
in
O.S.No: 775/2023

షేక్ అబ్దుల్ ..డి.హెచ్.ఆర్
వర్సెస్
షేక్ అక్రమ్ భాష .. జె.డి.ఆర్

టు,
జె.డి.ఆర్ చిరునామా
షేక్ అక్రమ్ భాష తండ్రి ఖాసీం పీరా, వయస్సు 32 సంవత్సరాలు, ముస్లిం, బేకరీ వ్యాపారం, అనూష పబ్లిక్ స్కూల్ దగ్గర, జడ్ పి బాలుర హై స్కూల్ వెనుక వైపు, గిద్దలూరు గ్రామం, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ - 523357

పై నెంబరు అమలు అర్జీలోని డిహెచ్ఆర్, నీపై అమలు అర్జీ పరిహారం కోరుతూ అమలు అర్జీని పై కోర్టునందు దాఖలు చేసినందున, సదరు అమలు అర్జీలో నీవు పైకోర్టులో హాజరై నీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 06-01-2025 వతేదీ యున్నది. నీవు వాయిదా రోజు ఉదయం 10-30 నిమిషాలకు నీవు స్వయంగ గాని, లేదా నీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలంటే తెలుపుకొనేది లేనిచో నీ పరోక్షమందు సదరు అమలు అర్జీని విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 16-09-2024

ఇట్లు
శ్రీ ఎ.తిరుమల ప్రసాద్,
డి.హెచ్.ఆర్ పరం అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా,
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం. 9393442442

దావా సమన్లు

IN THE COURT OF THE HON'BLE V ADDL. DISTRICT JUDGE AT GUNTUR
O.S.NO. 211/2014

Between:
Mudigonda Srinivasa Rao ... Plaintiff
And
M/s Viswas Real Estate & Infrastructure India Ltd.,, Rep. by its Mg. Director K.Satyanarayana and others ..Defendants
To,
D-35: Manduri Jyothi W/o Vasu Babu, Door No.7-46, Sudivaripalem Village, Inkollu Mandal, Prakasam District.
D-65: Kolla Radha S/o Tirupathi, R/o 5-82, Kambala Dinne, Prakasam District.
D-66: Bathini Srinivas Rao S/o Narasinga Rao, R/o. Door No.1-21-3, Ananthasagaram Village, Kandukuri Mandal, Prakasam District

పై నెంబరు దావాలో ప్రతివాదులకు సమన్లు నిమిత్తం పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పైన ఉదహరించిన ప్రతివాదులు ది.09-01-2025 న ఉ॥గం॥10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీపరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేదీ: 09-01-2025

యడ్లపల్లి కోటేశ్వరరావు,
వాది తరపు అడ్వకేట్, 2/18, బ్రాడీపేట,
గుంటూరు సెల్: 9397107449

జనరల్ నోటీసు

మహారాజ శ్రీ ఒంగోలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

A.S. No. 81/2024

పోనకల వెంకట శేషమ్మ మరియు ఇంకొకరు ... వాదులు
వర్సెస్
సాదినేని వెంకట రమణమ్మ (డైడ్) మరియు ఇతరులు ... ప్రతివాదులు

To.
2వ ప్రతివాది
చిరుకూరి రమాదేవి,
W/o. రామ సుబ్బారావు,
R/o. చిరుకురివారి వీధి, యూనియన్ బ్యాంక్ దగ్గర, నాగులుప్పలపాడు గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.
3వ ప్రతివాది
చిరుకూరి చంద్ర శేఖర్
S/o, చిరుకూరి రామ సుబ్బారావు
R/o. చిరుకురివారి వీధి, యూనియన్ బ్యాంక్ దగ్గర, నాగులుప్పలపాడు గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నంబరులో గల అప్పీల్ సూట్లో మీ ఇరువురి నోటీసు నిమిత్తము ఎన్ని సార్లు నోటీసు పంపినా నోటీసు తీసుకొనందున శ్రీయుత కోర్టు వారు ప్రజాశక్తి పత్రిక ప్రకటన ద్వారా మీ ఇరువురికి నోటీసు జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున ఈ ప్రకటన చూసిన తరువాత తేది. 29-01-2025 ఉదయం 10.30 లకు పై కోర్టు వారి ఎదుట మీ ఇరువురు స్వయముగాగాని, లేదా అడ్వకేటు ద్వారా గాని హాజరై మీ ఇరువురి యొక్క సమాధానం తెలుపుకొనవలసినది, లేని యెడల పై తెలిపిన అప్పీల్ సూట్లో మీ ఇరువురి పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేది : 01-01-2025.

ఇట్లు
పంగులూరి గోవిందయ్య
అడ్వకేట్, ఒంగోలు.

పురపాలక సంఘము - చీరాల

ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ నోటీసు నెం.9/2024-25/JTO

తేదీ : 02-01-2025

పనుల సంఖ్య = 6
విలువ రూ.72.00 లక్షలు
1 ఇ-ప్రొక్యూర్మెంట్ మార్కెట్ లో బిడ్ డాక్యుమెంట్లు లభ్యత ది.03-01-2025 ఉదయం గం.10.30 నుండి 17-01-2025 ఉదయం గం.11.00 వరకు
2 బిడ్ డాక్యుమెంట్లు స్వీకరించు ఆఖరి తేదీ. 17-01-2025 సాయంత్రం గం.4.00 వరకు మరియు తెరచు తేదీ. 17-01-2025 సాయంత్రం గం.4.30 కు

కమీషనరు, చీరాల మునిసిపాలిటీ, చీరాల
ఫోన్ నెంబరు: 9849906605

తదుపరి వివరముల కొరకు www.eprocurement.gov.in నుండి పొందగలరు.

కమిషనరు,
పురపాలక సంఘము,చీరాల

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలి

- తేమ శాతంతో పని లేకుండా కొనుగోలు చేయాలి
- రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు

ప్రజాశక్తి - పంగులూరు

కొండమంజూరు సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని, తేమ శాతంతో పని లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేయాలని రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు డిమాండ్ చేశారు. తేమ శాతం పేరుతో రైతులు పండించిన పంట ను ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు అరకొర ధరలకు పంట విక్రయించుకోవాల్సి వస్తున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని రామకూరు గ్రామంలో వరి ధాన్యం నూర్పుళ్ళు సందర్భంగా ధాన్యం రాశులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ, పంగులూరు మండలం రామకూరు గ్రామంలో సుమారు 400 ఎకరాల్లో రైతులు మాగాణి సాగు చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది పంట దిగుబడి కొంత ఆశాజనకంగా ఉన్నప్పటికీ సరైన ధర లేకపోవడంతో రైతులు నష్టపోవాల్సి వస్తుందన్నారు. గత ఏడాది ఇదే రోజుల్లో ఇక్కడ పండిన బిపిటి రకం వరి ధాన్యం బస్తా రూ.2,200 కొనుగోలు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం వ్యాపారులు కేవలం రూ.1,400 మించి కొనుగోలు చేయడం లేదన్నారు. ప్రభుత్వ మద్దతు ధర 1,740 ప్రకటించినట్లు తెలిపారు. ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో ప్రైవేటు వ్యాపారులు ధర తగ్గించి కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. పభుత్వం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తామని గత పది రోజులుగా చెవుతున్నట్లు తెలిపారు. అయినప్పటికీ ఇంతవరకూ

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించలేదని తెలిపారు.కొలు రైతులు, చిన్న సన్నగారు రైతులు తమ అవసరాలు నిమిత్తం తక్కువ ధరకే ప్రైవేట్ వ్యాపారులకు ధ్యాన్యాన్ని అమ్ముకుంటున్నారని రామారావు తెలిపారు.

తేమ శాతంతో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

ధాన్యంలో తేమ శాతం 17 ఉంటేనే కొనుగోలు చేస్తామని అధికారులు చెబుతున్నారని ఇది సరైనది కాదని రామారావు అన్నారు. ఇటీవల వరకు వర్షాలు కురిసి ధాన్యం ఓదెలపైనే తడిసిందని, అలాంటి ధాన్యాన్ని తేమశాతం 17 ఉంటేనే కొనుగోలు చేస్తామని, ఒక్కొక్క శాతం పెరిగే కొద్దీ ఒక్కొక్క కేజీ ఎక్కువ తీసుకుంటామని అధికారులు చెబుతున్నారని ఇది చాలా అన్యాయం అన్నారు . తేమశాతం 17 ఉండాలంటే ప్రస్తుత పరిస్థితుల్లో కష్టమని, అందువలన తేమ శాతంతో పని లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్

సచివాలయంలో తనిఖీ

ప్రజాశక్తి -పంగులూరు.

సచివాలయాల సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని ఎంపిడిఒ కె. స్వరూప రాణి తెలిపారు. మండల పరిధిలోని ముప్పవరం గ్రామ సచివాలయాన్ని శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలన్నారు. వివిధ పనుల కోసం వచ్చే ప్రజలను కార్యాలయం చుట్టూ తిప్పుకోకుండా వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. అనంతరం సిబ్బంది హాజరు, వివిధ రికార్డులను పరిశీలించారు. హౌస్‌హోల్డ్ జియో కోఆర్డినేషన్ సర్వే , పిఎస్ఎస్ ఇకెవైసి , ఎంఎస్ఎం ఈ సర్వే, అభివద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి కె.సుమంత్, ఆర్ డబ్ల్యుఎస్ ఎఇశివయ్య, సర్పంచి సాంబశివరావు, పంచాయతీ సెక్రెటరీ జానీ బేగం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

ఉపాధి కూలీల వేతనం పెంపు

ప్రజాశక్తి -చెరుకుపల్లి

ఉపాధి కూలీల రోజు వారీ వేతనం రూ.265 నుంచి రూ.300 పెంచినట్లు ఎంపిడిఒ ఎక్ మహబూబ్ సుభానితెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంపై పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి కమిషనర్ శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు మరియు లక్ష్యాల నిర్దేశిత్వం మరియు పనుల గుర్తింపు పై జనవరి నుంచి జూన్ వరకు నిర్దేశిత లక్ష్యాలపై ఆదేశాలు జారీ చేసినట్లు ఎంపిడిఒ తెలిపారు. ఈ మేరకు ఉపాధి హామీ పథకం సిబ్బందికి సంబంధించిన లక్ష్యాలు, కార్యక్రమాల అమలు తీరుపై ఆదేశాల జారీ చేసినట్లు పేర్కొన్నారు. వేతనదారుల సంఘం పునర్వవస్థీకరించి అర్హత కలిగిన చురుకుగా ఉండే వారిని మేట్లుగా నియమించాలని తెలిపారు. చేపల చెరువులు, ఫార్మ్ పాండ్లు, ఊర చెరువులు, కాలువలు సరిహద్దు కందకాలు తదితర పనులను గుర్తించాలని ఎంపిడిఒ మహబూబ్ సుభాని తెలిపారు. ఉపాధి హామీ పథకం సిబ్బందికి రోజువారి నెలవారీ లక్ష్యాలను నిర్దేశించి , సంబంధించిన లక్ష్యాలను చేరుకునే విధంగా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. లక్ష్యాలను చేరుకోని వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు.

ఇసుక తవ్వాలకు అనుమతి లేదు

ప్రజాశక్తి -వేటపాలెం

వేటపాలెం మండలంలో ఇసుక తవ్వకాలకు ఎవరికీ ఎలాంటి అనుమతులు లేవని చీరాల ఆర్‌డిఒ చంద్రశేఖర్ నాయుడు తెలిపారు.తహశీల్దారు కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ అక్రమ ఇసుక తవ్వకాలను గురించి సిబ్బంది ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు అక్రమ లేఅవుట్లపై సమగ్ర సమాచారం అందించాలని కోరారు ల్యాండ్ కన్వర్షన్ చేసుకొని వారికి నోటీసులు ఇవ్వాలన్నారు.

కారు, ఆటో, బైకు ఢీకొని ..

- ఒకరు మృతి
- ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి - పంగులూరు

కారు ముందువెళ్తున్న ఆటోను ఢీకొంది. ఆటో స్కూటీని ఢీకొని బోల్తా కొట్టింది. ఈ ఘటన ఓ వ్యక్తి మృతిచెందాడు. మరో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని భగవాన్ రాజుపాలెం సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం...మార్టూరు మండలం తాటివారి పాలెం మృతుడి బంధువు మృతిచెందాడు. ఆయన మృతదేహాన్ని చూసేందుకు అద్దంకి మండలం బొమ్మనంపాడుకు చెందిన కె. నాగేశ్వరరావు, ఆయన భార్య బైకు వెళ్తున్నారు. ఘటనా స్థలం వద్దకు వచ్చేసరికి బైకు వెనుకే వస్తున్న ఆటోను వెనుక నుంచి కారు ఢీకొంది. దీంతో ఆటో అదుపుతప్పి ముందు వెళ్తున్న స్కూటీని ఢీకొని బోల్తా కొట్టింది. దీంతో నాగేశ్వరరావు, ఆయన భార్య రోడ్డుపై పడిపోయారు. అదే సమయంలో కారు నాగేశ్వరరావు పై నుంచి వెళ్ళింది. దీంతో ఆయన అక్కడిక్కడే మృతిచెందాడు. ఆటో ప్రయాణిస్తున్న శ్రీనివాసరావు, సుగుణమ్మ, మరో మహిళకు గాయాలయ్యాయి. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. క్షతగాతులను గుంటూరు, నరసరావు పేట వైద్యశాలలకు తరలించారు. రేణింగవరం ఎస్ఐ వినోద్‌బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలి : ఎఒ

ప్రజాశక్తి- పంగులూరు.

రబీ సీజన్‌లో పంటలు సాగు చేసే ప్రతి రైతు తమ పంటలకు తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలని ఎఒ డి.సుబ్బారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని తూర్పు కొప్పెరపాడు చందలూరు గ్రామాల్లో నిర్వహిస్తున్న పంట నమోదు కార్యక్రమాన్ని ఎఒ శు క్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్‌కు సంబంధించి ఈ క్రాప్ నమోదు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రాప్ నమోదు చేయించుకోవడం వల్ల రైతులు పండించిన పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు అమ్ముకోవచ్చునని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగితే నష్టపరిహారం పొందడానికి , సున్నా వడ్డీ రాయితీ పొందే అవకాశం ఉంటుందన్నారు. రబీ సీజన్‌లో సాగు చేసిన పంటలకు బీమా చేయించుకోవాలన్నారు. పంటల బీమా ప్రీమియం చెల్లించేందుకు ఈనెల 15 వరకూ అవకాశం ఉన్నట్లు తెలిపారు. వరి, శనగ, మినుము,జొనన, మొక్క జొన్న తదితర పంటలు సాగుచేసిన రైతులు బీమా చేసుకోవాలన్నారు. రైతులు అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ అధికారి, రైతులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి- ఇంకొల్లు

ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగ పెన్షనుదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చీరాల సబ్ ట్రెజరీ మద్ది వెంకట సుబ్బారావు తెలిపారు. ఇంకొల్లులో తగిరస వీరాంజనేయులు ఇంటి వద్ద పెన్షనుదారుల సంఘం సభ్యులతో వుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీరాల సబ్ ట్రెజరీ వెంకట సుబ్బారావు మాట్లాడుతూ ఇంకొల్లుతోపాటు చుట్టుపక్కల మండలాలకు సంబంధించిన ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగ పెన్షన్ దారులకు, ఎలాంటి సమస్యలు ఉన్న తమకంటే ముందే సంఘం కార్యదర్శి కరి కమలేశ్వరరావు స్పందించి వారి గహాల వద్దకు వెళ్లి పరిష్కారానికి కషిచేస్తున్నందుకు అభినందనలు తెలిపారు. పింఛను దారులకు సంబంధించిన సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడానికి కషిచేస్తానని హామీ ఇచ్చారు. పింఛనుదారుల సంఘం జిల్లా అధ్యక్షులు రావుల బాపయ్య మాట్లాడుతూ, పెన్షనర్లందరూ సమాఖ్యమై, ఐక్యంగా తమ సమస్యల పరిష్కారం కోసం సంఘాన్ని అభివద్ధి చేసుకోవలసిన అవసరం ఉందని అన్నారు. అనంతరం సీనియర్ పింఛనుదారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పుట్టా రామచంద్ర మూర్తి, అద్దంకి మండల నాయకుడు మస్తాన్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిండికేట్ బ్యాంక్ , ఎస్‌బిఐ మేనేజర్లు, పెన్షనుదారుల సంఘం జిల్లా కోశాధికారి ఎర్రం కష్ణమూర్తి, తుమాటి ఆంజనేయులు, పివి.సుబ్బారావు, చెన్నకేశవరావు, గోపాలరావు పాల్గొన్నారు.

బైకు బోల్తా : వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-బల్లికురవ

బైకు అదుపుతప్పి బోల్తా కొట్టిన ఘటనలో ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. ఈ ఘటన వలపర్ల-కొమ్మినేని వారి పాలెం రహదారిలో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో అద్దంకి మండలం రెడ్డిపాలెం గ్రామానికి చెందిన హనుమంతరావుకు గాయాలయ్యాయి. క్షతగాత్రుడు సొంత పనుల నిమిత్తం కొమ్మినేని వారి పాలెం వెళుతున్నాడు. అద్దంకి మేజర్ బ్రిడ్జి దాటిన తరువాత మూలమలుపులో బైకు అదుపు తప్పి బోల్తా కొట్టింది. దీంతో హనుమంతరావుకు గాయాలయ్యాయి. 108 సిబ్బంది నాగరాజు, రామాంజనేయులు క్షతగాత్రుడి అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-మార్కాపురం

ప్రైవేటు స్కూల్ బస్సును రివర్స్ చేస్తున్న సమయంలో అదుపు తప్పి బైకులపైకి దూసుకొచ్చింది. ఈ ఘటనలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మూడు బైకులు ధ్వంసమయ్యాయి. ఈ మార్కాపురం పట్టణంలోని నాగులవరం రోడ్డులో మీనా మసీదు వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో మండల పరిధిలోని నికరంపల్లి గ్రామానికి చెందిన దొండపాటి అచ్చిరెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. మార్కాపురం పట్టణం పదో వార్డుకు చెందిన షేక్ మస్తాన్ స్వల్పంగా గాయపడ్డారు. క్షతగాత్రులను మార్కాపురం ప్రభుత్వ సర్వజన వైద్య శాలకు తరలించారు. పట్టణ ఎస్ఐ ఎం.సైదుబాబు ప్రమాదస్థలాన్ని పరిశీలించారు.కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

ప్రజా శక్తి - ముండ్లమూరు

ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యలతో ఓవ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన మండల పరిధిలోని జమ్మలమడక గ్రామంలో బుధవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్తుల వివరాలు ప్రకారం... గ్రామానికి చెందిన సుంకర రామిరెడ్డి (43) అనే వ్యక్తి గ్రామంలోని నూతన సచివాలయ భవనంలో మెట్లు వద్ద ఇనుప గ్రిల్స్‌కు ప్లాస్టిక్ వైరతో ఉరి వేసుకొని మతి చెందాడు. రామిరెడ్డి గత పంచాయతీ ఎన్నికలలో సర్పంచిగా పోటీచేసి రూ.40 లక్షలు ఖర్చు పెట్టాడు. నాలుగు నెలల క్రితం యాక్సిడెంట్ కాలు విరిగింది. అప్పులతోపాటు అనారోగ్య సమస్యలు తోడు కావడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తల్లి సుంకర హనుమాయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ.నాగరాజు తెలిపారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వైద్యశాలకు తరలించారు.

ఘనంగా స్పోర్ట్స్‌డే

ప్రజాశక్తి - నగరం

స్థానిక శ్రీ వెలగపూడి రామకష్ణ స్మారకకళాశాలలో స్పోర్ట్స్ డే శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి, కళాశాల వైస్ ప్రెసిడెంట్ ఎన్ వి. కష్ణ ప్రసాద్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికష్ణ, ఫార్మర్ సెక్రెటరీ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా మాజీ డైరెక్టర్ సిబిఎస్ఇ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ డిపార్ట్మెంట్ డాక్టర్ పున్నయ్య చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ వల్లభనేని బుద్ది చౌదరి మాట్లాడుతూ క్రీడ దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం తనకెంతో సంతోషదాయకంగా ఉందన్నారు. డాక్టర్ పున్నయ్య చౌదరి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో బ్రాంచ్ మెటల్ సాధించిన గాయత్రి, ఆల్ ఇండియా వెయిట్ లిఫ్టింగ్ కాంపిటేషన్‌లో అరుణేష్ బాబు బ్రాంచ్ మెడల్స్ సాధించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రెసిడెంట్ ఎన్‌వి. కష్ణ ప్రసాద్, ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికష్ణ, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ వి.సాంబ మూర్తి, కళాశాల అకాడమిక్ డైరెక్టర్ వి.వి వెంకటేశ్వరరావు , ఇంటర్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ అనగాని శ్రీనివాసరావు కళాశాల సూపరింటెండెంట్ పి. అమరేష్ రెడ్డి పి. శ్రీనివాసరావు , సురేష్ బాబు , అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

లవకుమార్‌ను అభినందిస్తున్న వరికూటి అశోక్‌బాబు

లవకుమార్‌కు అభినందనలు

ప్రజాశక్తు భట్టిప్రోలు

వైసిపి బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన కోగంటి లవకుమార్‌కు వైసిపి వేమూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. బాపట్ల జిల్లాలోనే కాక వేమూరు నియోజకవర్గంలో కూడా వైసిపి అభివద్ధికి కషి చేయాలని అశోక్ బాబు కోరారు. లవకుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను పూర్తిస్థాయిలో అమలు చేసి జిల్లా, నియోజకవర్గంలో పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు కషి చేస్తానని హామీ ఇచ్చారు. వేమూరు నియోజకవర్గ పరిధిలోని వైసిపినాయకులు, కార్యకర్తలు, మహిళలు లవకుమార్‌ను కలిసి పుష్పగుచం అందజేసి అభినందనలు తెలిపారు.

ఈపూరి గణేష్‌ను సన్మానిస్తున్న కోటేశ్వరరావు

గణేష్‌ను కలిసిన కోటేశ్వరరావు

ప్రజాశక్తి - నగరం

వైసిపి బాపట్ల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా మండల పరిధిలోని ఏలేటి వారి పాలెంకు చెందిన నిజాంపట్నం కోటేశ్వరావు నియమితులయ్యాడు. ఈ మేరకు వైసిపి కేంద్ర కార్యాలయం నుంచి కోటేశ్వరరావుకు ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా వైసిపి రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవురి గణేష్‌ను చెరుకుపల్లిలోని ఆయన నివాస గృహంలో కోటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలసి దుశ్యాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు ఈ సందర్భంగా కోటేశ్వరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాపట్ల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించినందుకు వైసిపి అగ్ర నాయకులకు కతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తమ వంతు కషి చేస్తానని తెలిపారు గణేష్‌ను కలిసిన వారిలో నగరం గ్రామ సర్పంచి ఇంకొల్లు రామకష్ణ, పూడివాడ గ్రామ సర్పంచి పాగోరు వెంకటేశ్వరరావు, కొండలురెడ్డి తదితరులు ఉన్నారు.

సర్టిఫికెట్లు అందుకుంటున్న విజేతలు

విజేతలకు అభినందనలు

ప్రజాశక్తి-వేటపాలెం

బాపట్లలో జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ శుక్రవారం నిర్వహించారు. మండల పరిధిలోని పందిళ్ళపల్లి హైస్కూల్‌కు చెందిన ఏడవ తరగతికి చెందిన పింజల నికేష్ కుమార్, పధివి షణ్ముఖేశ్వర్ క్విజ్ పోటీలలో ప్రథమ స్థానం, ద్వితీయ స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శేఖర్‌రావు తెలిపారు. విజేతలకు సర్టిఫికెట్స్, బహుమతులు అందజేశారు. గైడ్ టీచర్స్‌గా బత్తుల నీలిమ సిహెచ్. భవాని వ్యవహరించారు.విజేతలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెడబలిమి శేఖర్‌రావు , ఎస్ఎంసి చైర్మన్, వైస్ చైర్మన్ చెరుకూరి రాంబాబు, బండ్ల భారతి , ఓల్డ్ స్టూడెంట్స్ సొసైటీ అధ్యక్షుడు ఊటుకూరి శ్రీమన్నారాయణ ప్రధాన కార్యదర్శి రొండా దశరథ్, ఉపాధ్యాయులు అభినందించారు.

సిఐటియు బాపట్ల పట్టణ కార్యదర్శి శామ్యూల్ మృతి

- రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్సపొందుతూ కన్నుమూత
- సంతాపం తెలిపిన సిఐటియు, సిపిఎం నేతలు
- నేడు కర్లపాలెం మండలం, పేరలిపాడులో అంత్యక్రియలు

శ్యామూల్ మృతదేహం

శ్యామూల్(ఫైల్)

శ్యామూల్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న రమాదేవి

ప్రజాశక్తి - బాపట్ల

సిఐటియు బాపట్ల పట్టణ కార్యదర్శి జంగం శామ్యూల్ (45) రోడ్డు గాపడ్డాడు. గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. శామ్యూల్ బాపట్ల నుంచి హైదరుపేటలోని తన నివాసానికి బుధవారం బైకుపై వెళుతున్న సమయంలో నాగరాజు కాలువ వంతెనపై టాటాఏస్ వాహనం ఢీ కొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఆయనకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మొదటి నుంచి ప్రజా ఉద్యమాల్లో ఉన్న శామ్యూల్ బాపట్ల ప్రాంతంలో గ్రామీణ నీటి పారుదల శాఖలో పనిచేస్తూ అక్కడ యూనియన్ ఏర్పాటు చేసి నాయకుడిగా కార్మికుల సమస్య పరిష్కారానికి కృషి చేశారు. అనంతరం గుంటూరు జిల్లా కేంద్రంలో కెవిపిఎస్, సిఐటియులో పూర్తి కాలం కార్యకర్తగా పనిచేశారు. అనంతరం ఆర్‌టిసిలో ఉద్యోగం రావడంతో బాపట్ల డిపోలో మెకానిక్‌గా పనిచేస్తున్నారు. ఆర్‌టిసిలో ఉద్యోగం చేస్తూ బాపట్ల ప్రాంతంలో వివిధ రంగాల కార్మికుల, ఉద్యోగుల సమస్యలపై స్పందించి వాటి పరిష్కారానికి పనిచేస్తున్నారు. బాపట్ల జిల్లాగా ఏర్పడిన అనంతరం జిల్లా కేంద్రం లోని ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగే అన్ని సమావేశాల ఏర్పాట్లు చూసేవారు.

గుంటూరులో ప్రభుత్వ వైద్యశాలలో శామ్యూల్ మతదేహానికి సిఐటియు, సిపిఎం నేతలు నివాళి అర్పించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.రమాదేవి గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు చేరుకొని శామ్యూల్ మతికి సంతాపం తెలిపారు. శామ్యూల్ భార్యను, కుమార్తెలను ఓదార్చారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి నేతాజి, జిల్లా కమిటీ సభ్యులు శామ్యూల్ మతికి తీవ్ర సంతాపం తెలిపారు.

శామ్యూల్ మృతి కార్మిక ఉద్యమానికి లోటు

సిఐటియు బాపట్ల పట్టణ కార్యదర్శి జంగం శామ్యూల్ మృతి కార్మిక ఉద్యమానికి తీవ్ర లోటని సిఐటియు బాపట్ల జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్. మణిలాల్ ,సిహెచ్ మజుందర్ ఓ ప్రకటనలో తమ సంతాపం తెలిపారు. శామ్యూల్ మరణానికి ముందు రోజు వరకూ అనేక కార్యక్రమాల్లో నిత్యం పాల్గొంటూ కార్మిక వర్గ సమస్యలపై అనేక పోరాటాలు నిర్మించడంలో కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. శామ్యూల్ మతి పట్ల సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య, సిఐటియు నాయకులు కె. శరత్, ప్రజాసంఘాల నాయకులు కష్ణమోహన్, నూతలపాటి కోటేశ్వరరావు, వై. భాస్కరరావు, కె. నాగేశ్వరరావు, కుమార్, ఎం. బుచ్చిరాజు , లక్ష్మణ్, ఆర్‌టిసి కార్మిక సంఘాల నాయకులు తిరుమలరెడ్డి, మున్నంగి కుమార్ తదితరులు సంతాపాన్ని తెలిపారు.

నేడు పేరలిపాడులో శామ్యూల్ అంత్యక్రియలు

శ్యామూల్ స్వగ్రామైన కర్లపాలెం మండలం పేరలిపాడులో శనివారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

అర్జీలను పరిష్కరించాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-వేటపాలెం

గ్రామ రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను నిషితంగా పరిశీలించి పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులదే ఆర్‌డిఒ చంద్రశేఖర్ నాయుడు తెలిపారు. మండల పరిధిలోని పాపాయపాలెం గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ భూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం ఆర్‌డిఒ మాట్లాడుతూ గామాల్లోని భూ వివాదాలను పరిష్కరించుకోవడానికి రెవెన్యూ సదస్సులు చక్కటి వేదికని తెలిపారు. భూ సమస్యలు ఉంటే అర్జీలు ఇచ్చి పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు

అర్జీని పరిశలిస్తున్న ఆర్‌డిఒ చంద్రశేఖర్ నాయుడు

పి.పార్వతి, సర్వేయర్ తాతా శ్రీనివాసరావు, పంచాయతీ సెక్రటరీ పూర్ణ కుమారి పాల్గొన్నారు

బల్లికురవ : రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తహశీల్దారు రవి నాయక్ తెలిపారు. మండల పరిధిలోని వల్లాపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పరిష్కారం గాని సమస్యలను పరిష్కరించడమే రెవెన్యూ సదస్సుల లక్ష్యమని తెలిపారు. అనంతరం ప్రజల నుంచి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పోతురాజు, సర్వేయర్ శంకర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-బాపట్ల

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి మజుందర్ మాట్లాడుతూ 2023 డిసెంబర్ 26 నుంచి 2024 జనవరి 11 వరకూ మున్సిపల్ కార్మికుల సమ్మె సందర్భంగా అప్పటి ప్రభుత్వం మున్సిపల్ కార్మికులతో కుదుర్చుకున్న ఒప్పందాలను అమలు చేయాలన్నారు. పలు విభాగాల్లో పని చేసే కార్మికులకు గతంలో అందరికీ ఒకే రకంగా వేతనాలు చెల్లించేవారని తెలిపారు. ప్రస్తుతం పారిశుధ్య కార్మికులకు రూ.21 వేలు ఇస్తున్నట్లు తెలిపారు. ఇంజినీరింగ్ కార్మికులకు రూ 12వేలు, రూ 15 వేలు వేతనాలుగా చెల్లిస్తున్నట్లు తెలిపారు. నిత్యావసర వసువులు, విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. గతంలో సమ్మె సందర్భంగా చేసుకున్న ఒప్పందాలు అమలు చేయాలన్నారు. కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని, రిటైర్మెంట్ వయస్సు 62 ఏళ్లకు పెంచాలని, ప్రమాదవశాత్తు చనిపోయిన కార్మికులకు రూ.7 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రఘునాధరెడ్డికి వినతి

బాపట్లలో కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

చీరాలలో ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

పత్రం అందజేశారు. .ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రత్నం, మురళి ,సుబ్బారావు, ప్రమీల, హరిబాబు ,సాంబిరెడ్డి, అంకారావు, కార్మికులు తదిరుతులు పాల్గొన్నారు .

చీరాల : మున్సిపల్ ఇం/తీనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఇంజనీరింగ్ అవుట్ సోర్సింగ్ సిబ్బంది సమస్య పరిష్కరించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్మికులను సర్వీసును బట్టి పర్మినెంట్ చేయాలని కోరారు. అనంతరం మునిసిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షుడు ఎన్.బాబూరావు, ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియూ)బాపట్ల జిల్లా కన్వీనర్ చిమట వీరాస్వామి, జిల్లా కమిటీ సభ్యులు షేక్ చాంద్‌బాషా, గొల్లప్రోలు నాగేశ్వరరావు, కార్మికులు తదిరులు పాల్గొన్నారు.

అద్దంకి : మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్రకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పి.ఆదాం ఇంజినీరింగ్ భాగం అధ్యక్షుడు ఉసురుపాటి సామేలు, ఉపాధ్యక్షులు జి. పెద్ద మార్కు, కార్యదర్శి శ్రీ వసంతరావు, కమిటీ సభ్యులు ఎం.రమాదేవి, ఎం. ప్రేమ్, వై. అనూష తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న వైద్యులు

'అపెక్స్'లో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-ఒంగోలు

స్థానిక సుజాతనగర్‌లోని అపెక్స్ హైస్కూల్లో ఫౌండర్ చైర్మన్ కీర్తిశేషులు మండాది శ్రీనివాసరెడ్డి జయంతిని పురస్కరించుకొని మెడిక్యూర్ హాస్పిటల్స్ వారి సహకారంతో శుక్రవారం మెగా ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో ఎముకలు మరియు కీళ్ళ వైద్య నిపుణులు కె.శ్రీనాథ్, గుండె సంబంధిత వైద్య నిపుణులు కె.శ్రీధర్‌బాబు, గైనకాలజిస్టులు డాక్టర్ కె.జ్యోత్స్న, డాక్టర్ కె.రవళి, వైద్యులు డాక్టర్ ఎం.సుస్మిత, సిహెచ్.నరేంద్రవర్మ, కె.నాగూర్‌బాబు, పి.స్టీఫెన్ కిషోర్‌బాబు, ప్రత్యూష వైద్యసేవలందించారు. సుమారు 400 మందికి పైగా విద్యార్థులు తల్లిదండ్రులకు వైద్య పరీక్షలు నిర్వహించి..ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమంలో కీర్తిశేషులు మండాది శ్రీనివాసరెడ్డి సతీమణి శ్రీదేవి, పాఠశాల కరస్పాండెంట్ కె.శివకోటిరెడ్డి పాల్గొన్నారు.

షీల్డ్ అందుకుంటున్న విద్యార్థిని కీర్తన

వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థిని సత్తా

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని డి.కీర్తన జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో సత్తా చాటారు. శుక్రవారం ఒంగోలులో జరిగిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో వ్యక్తిగత విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచింది. 'స్మార్ట్ పోల్' అనే అంశంపై కీర్తన ప్రదర్శించిన 'కత్యం' ప్రథమ స్థానం పొందడమే కాకుండా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కాబడింది. గైడ్ టీచర్‌గా పిఎస్ఎల్ కామేశ్వరి వ్యవహరించారు. ఈ మేరకు డి.కీర్తన ప్రశంసా పత్రంతో పాటు షీల్డ్‌ను డిఇఒ కిరణ్‌కుమార్ చేతులమీదుగా అందుకోవడం జరిగింది. ఆ పాఠశాల హెచ్ఎం వి.శ్రీదేవితో పాటు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని కీర్తనను ప్రత్యేకంగా అభినందించారు.

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

స్త్రీ విద్య అభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమ కారిణి సావిత్రిబాయి పూలే అని ఎంఈవో పి.ఆంజనేయులు అన్నారు. శుక్రవారం యర్రగొండపాలెం పట్టణంలోని బీసీ ప్రాథమిక పాఠశాలలో బీసీ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు పద్మావతి, గీతాంజలి, సిహెచ్ సుధ, మల్లేశ్వరి, అనిత, జ్యోతి, విజయబాయిలను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో-2 మల్లు నాయక్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో పాటు బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు యాపర్తి వీరయ్య, ప్రధాన కార్యదర్శి బట్టపోతుల వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు యడవల్లి రామయ్య, మండల అధ్యక్షులు పండ్ల బ్రహ్మయ్య పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు..

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు

ప్రజాశక్తి-మార్కాపురం

ఆటో కార్మికులకు ప్రత్యేకంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఏపీ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) మార్కాపురం నియోజక వర్గ సమావేశం స్థానిక సిఐటియు కార్యాలయంలో షేక్ మహ్మద్‌బాషా అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా ఆ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికులు ఆటోలు నిలుపుకునేందుకు ప్రత్యేకంగా స్టాండు లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. ఆటో స్టాండ్‌లకు ప్రభుత్వమే స్థలాన్ని చూపించాలని డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న శ్రీనివాసులు

చలానాల పేరుతో కార్మికుల నుండి అధిక మొత్తాలను వసూలు చేసే విధానం మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. సంక్షేమ బోర్డు ద్వారా రవాణా రంగ కార్మికులను ఆదుకోవాలని కోరారు. సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం రఫీ మాట్లాడుతూ ఆటో కార్మికులకు స్టాండ్ లేక, ఆటో బాడుగలు దొరక్క ఆటో కోసం తీసుకున్న ఫైనాన్స్ నెల వారీ కిస్తీలు కట్టలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆటో కార్మికుల కుటుంబ జీవనం చాలా కష్టంగా ఉందన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని, ప్రభుత్వమే ఆటో కొనుగోలుకు రుణం ఇవ్వాలని అన్నారు. కార్మికులను ఇబ్బందికి గురిచేసే చర్యలు మానుకోవాలని, లేనిపక్షంలో రాబోయే కాలంలో కార్మికులతో ఐక్యంగా ఉద్యమం చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శిలు కె.సుబ్బరాయుడు, పందీటి రూబేన్, మండల నాయకులు జె.నాగరాజు, నారాయణరెడ్డి, నాగూర్‌వలి, హారున్, బాబు, గురవయ్య తదితర ఆటో కార్మికులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ కార్మికులకు..

స్కిల్డ్, సెమీ స్కిల్డ్ వేతనాలు చెల్లించాలి

సమస్యల పరిష్కారం కోసం కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మున్సిపాలిటీలో ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, స్కిల్డ్, సెమీ స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని కోరుతూ స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా జరిగింది. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం రఫీ మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 123 నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాలు, నగర పంచాయతీలలో ఇంజనీరింగ్ విభాగాలైన మంచినీటి నిర్వహణ, వీధి దీపాలనిర్వహణ, పట్టణ ప్రణాళికా విభాగం నిర్వహణ, పిట్టర్స్, మెకానిక్స్, కంప్యూటర్ ఆపరేటర్లు, ఆఫీసు నిర్వహణ, బిల్ కలెక్టర్స్, సూపర్వైజర్స్, వాచ్‌మెన్ తదితర విభాగాలకు చెందిన సుమారు 13 వేల మంది కార్మికులు 20 నుండి 25 ఏళ్లుగా పనిచేస్తున్నారన్నారు.

ధర్నా చేస్తున్న కార్మికులు

ప్రజలకు ప్రభుత్వం తరపున సేవలందిస్తున్నారని, వీరికి 2018 సంవత్సరం వరకు పారిశుధ్య కార్మికులతో పాటు సమానంగా జీతాలు చెల్లించారన్నారు. ప్రస్తుతం పారిశుధ్య కార్మికుల కంటే తక్కువ వేతనాలు చెల్లించడం సరైనది కాదన్నారు. రాత్రి, పగలు, ఎండా, వానలు లెక్కచేయక ప్రమాదకర పనులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు జీవో ఎంఎస్ నెంబర్ 36 ప్రకారం వేతనాలు ఇవ్వాలన్నారు. వేతనాలు పెంచాలని, నిత్యం ప్రమాదకర పరిస్థితులలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు రిస్కు అలవెన్స్ చెల్లించాలని, పనిచేసేందుకు అవసరమైన పనిముట్లు, కిట్లు, డ్రస్ కోడ్ ఇవ్వాలన్నారు. అదనపు పనులకు కేటాయించినప్పుడు టీఏ, డీఏలు చెల్లించాలన్నారు. కాంట్రాక్ట్ వర్కర్స్ రెగ్యులైజేషన్ అండ్ యాక్ట్ 1970 ప్రకారం శాశ్వత స్వభావం కలిగి అత్యంత ప్రమాదకర విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కె.సుబ్బరాయుడు, జి హరి, షేక్ ఇమాంషా, ఎం.చెన్నకేశవులు, పి శ్రీను, ఆరెపల్లి రమణ, కనకయ్య, శేషిరెడ్డి, ఎన్ శ్రీను, ఎం అల్లూరయ్య, రషీద్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపట్నం బస్టాండ్‌లో

శాశ్వత బస్ షెల్టర్ అవసరం: సిపిఎం

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

నగరంలోని కొత్తపట్నం బస్టాండ్‌లో శాశ్వత బస్ షెల్టర్ నిర్మించాలని సిపిఎం నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఆ ప్రాంతంలో జరుగుతున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపట్నం బస్టాండ్ లో గతంలో శాశ్వత బస్ షెల్టర్ ఉండేదని గుర్తు చేశారు. ప్రస్తుతం అక్కడ బస్ షెల్టర్ లేని కారణంగా కొత్తపట్నం వైపు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అక్కడ బస్సు షెల్టర్ నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు తంబి శ్రీనివాసులు, శాఖ కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు, బి రామయ్య, ఎన్ కోటయ్య, బి చిన్నబ్బాయి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

ఇండో నేపాల్ క్రీడలకు ఎంపిక

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సాంఘిక సంక్షేమ గురుకుల బాలికలు ఇద్దరు ఇండో నేపాల్ అంతర్జాతీయ క్రీడలకు ఎంపికయినట్లు ఆ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ దుడ్డు జయ తెలిపారు. కొండెపి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల లో ఎనిమిదో తరగతి చదువుతున్న ఎ కావ్య, కె లక్ష్మి ప్రశాంతి ఎంపికయ్యారని పేర్కొన్నారు. నేపాల్ లోని పోఖర లో ఈ నెల ఐదు నుంచి ఎనిమిది వరకు జరిగే ఇండో నేపాల్ జంప్ రోప్ అంతర్జాతీయ ఛాంపియన్ షిప్ కు వారు తలపడనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, కోఆర్డినేటర్ జయ, ప్రిన్సిపల్ ఎస్ అరుణ, క్రీడాకారులను అభినందించారు.

పారిశుధ్య ప్రాధానత్యపై శిక్షణ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండలంలోని చాపలమడుగు, నాయుడుపాలెం, కొమరోలు గ్రామ పంచాయతీల నందు శుక్రవారం సార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో నీరు, పారిశుధ్య ప్రాధాన్యతపై గ్రామస్థాయి కమిటీ సభ్యులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా సార్డ్స్ సంస్థ ఏపిఎం మందా మరియబాబు మాట్లాడుతూ గ్రామాలలో నీటి వనరుల నిర్వహణ, శుభ్రత, పారిశుధ్య సమస్యలు సవాలుగా మారుతున్నాయని తెలిపారు. ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు గ్రామ స్థాయిలో కమిటిలు కీలకంగా పని చేయాలని చెప్పారు. చెత్త, మురుగు, డ్రైనేజీ నిర్వహణ పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీ, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి-పుల్లలచెరువు

మండలంలోని పిడికిటివానిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డిజెవి ప్రసాద్ చేతులమీదుగా పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం స్టడీమెటీరియల్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఎం పూర్ణయ్య, ఏడుకొండలు, ఆర్ దేశానాయక్, యలమందయ్య, సుబ్బారావు, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

10న మండల సమావేశం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండల సమావేశం ఈ నెల 10న ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించచనున్నట్లు ఎంపిడివో బండారు శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. సమావేశంలో వెలుగు, పశు సంవర్ధక శాఖ, ఐసీడీఎస్, వైద్య, ఆరోగ్యం, విద్యా, హౌసింగ్, పంచాయితీ రాజ్, చెంచులు, మంచినీటి ఎద్దడి, పౌర సరఫరాలు, విద్యుత్, వ్యవసాయం. ఉపాధితో పాటు ఎంపిపి ప్రతిపాదించిన అంశాలపై సమీక్ష నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లతో పాటు మండల పరిధిలోని అన్ని శాఖల ఉద్యోగులు హాజరుకావాలన్నారు.

బెల్లం ఊట ధ్వంసం

ప్రజాశక్తి-పుల్లలచెరువు

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్టీఎఫ్ మంగళగిరి, ఈఎస్టీఎఫ్ మార్కాపురం ఏసీ ఒంగోలు టీములు, యర్రగొండపాలెం ఎస్‌హెచ్ఓ ఆధ్వర్యంలో మండలంలోని నాటుసారా స్థావరాలపై శుక్రవారం దాడులు నిర్వహించారు. ఈ దాడులలో మండలంలోని నరాజాముల తాండ సమీప అటవీ ప్రాంతంలో నాటుసారా తయారీకి ఉపయోగించే 300 లీటర్ల బెల్లం ఊటను ఎక్సైజ్ అధికారులు ధ్వంసం చేశారు. నాటుసారా తయారీ, అమ్మకాలు, మద్యం అమ్మినా, బెల్ట్ షాపులు నిర్వహించినా.. వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

హుండీ ఆదాయం రూ.5,85,374

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవస్థానంలో హుండీ లెక్కింపు శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆలయానికి హుండీ ఆదాయం రూ.5,85,374 వచ్చింది. లెక్కింపు ప్రక్రియను ఆలయ కార్యనిర్వహణాధికారి గొలమారి శ్రీనివాసరెడ్డి పర్యవేక్షించారు.

రైతుల భూ సమస్యలు పరిష్కరించాలి

మంగళగిరి సిసిఎల్ఎ రెవెన్యూ కాన్ఫరెన్స్‌లో టిడిపి దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

ప్రజాశక్తి-దర్శి

మంగళగిరిలోని సీసీఎల్ఎ కార్యాలయంలో రెవెన్యూశాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన జోన్-3కి చెందిన నాలుగు జిల్లాల కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో ప్రాంతీయ రెవెన్యూ సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు లేకుండా తక్షణమే భూ సమస్యలు పరిష్కరించే విధంగా రీసర్వే జరపాలని కోరారు. భూ సమస్యలపై సంబంధిత రెవిన్యూశాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్‌కు విన్నవించారు. వెనుకబడిన దర్శి ప్రాంతంలో అనేక భూవివాదాలు ఉన్నాయని అన్నారు. పట్టాలిచ్చిన భూములకు పాస్‌పుస్తకాలు ఇవ్వడం లేదని అన్నారు. చుక్కలు భూములు పేరుతో అనేమంది రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. 22ఏలో అనేక భూములు ఉండడం వల్ల రైతులు రిజిస్టర్లు కాక ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. అటవీ సమీపంలోని భూములు కూడా రిజిస్టర్లు చేయడం లేదని, ఏళ్ల తరబడి కొన్ని భూములు ఫారెస్ట్ ప్రాంతంలో రైతులు సాగు చేసుకుంటున్న వారికి పాస్‌పుస్తకాలు, బ్యాంకులు రుణాలు ఇవ్వక చిన్న, సన్న కారు రైతులు బాధపడుతున్నారని అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రూ.కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కొందరు దారాదత్తం చేసుకొని అనుభవిస్తున్నారని అన్నారు. వాటిపై వెంటనే సర్వే చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. తమ నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు కొందరు వైసీపీ నేతల కనుసన్నల్లో ఉన్నాయని తెలుస్తుందన్నారు. ఇనామ్, ఎస్టేట్ భూములు, ఇళ్ల స్థలాల రెగ్యులేషన్, రెవెన్యూ వివాదాలను పరిష్కరించాలని కోరారు. ఇటీవల జరిగిన రెవిన్యూ సదస్సులలో అనేక దరఖాస్తులు వచ్చాయని వివరించారు. స్పెషల్ అధికారులను నియమించి రెవిన్యూ సమస్యలను వెంటనే పరిష్కారం చేసి రైతులకు మేలు జరిగే విధంగా స్పెషల్ ఆఫీసర్లను నియమించి రి-సర్వే చేపట్టాలని కోరారు. దర్శి అద్దంకి రోడ్‌లోని సర్వే నెం.340/5లో ప్రభుత్వభూమి ఆక్రమించి కన్స్ట్రక్షన్స్ స్టార్ట్ చేశారని, దర్శి ఈస్ట్ గంగవరంలో 30సెంట్లలో కుంట భూమిని నకిలీ డాకుమెంట్స్ తయారు చేసి ఆక్రమించాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. దర్శి పొదిలి రోడ్‌లో వాగును ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్నారని అన్నారు. గతంలో వైసీపీ జగనన్న కాలనీ పేరుతో దూరప్రాంతం, కొండలకు అనుకోని ఇచ్చారని అన్నారు. అవి నిరంపయోగంగా ఉన్నాయని చెప్పారు. కావున దర్శి పట్టణం ఆనుకోని ప్రభుత్వ భూమి ఎక్కువగా ఉందని, ఆ భూమిని సర్వే చేపించి చంద్రన్న కాలనీలు ఇవ్వగలిగితే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. దీనిపై రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఇతరులు మంత్రులు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ ప్రాంతీయ రెవెన్యూ సదస్సుకు విద్యుత్‌శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్, బాపట్ల ఎంపీ క్రిష్ణాప్రసాద్, ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి పుల్లారావు, దూళిపాళ్ల నరేంద్రకుమార్, బూర్ల రామాంజినేయులు, దామరచర్ల జనార్ధన్, జూలకంటి బ్రహ్మారెడ్డి, అరవిందబాబు, నారాయణరెడ్డి, అశోక్‌రెడ్డి, ఏలూరి సాంబశివరావు, దామరచర్ల సత్య, చీరాల, కనిగిరి శాసన సభ్యులు ఎంఎం కొండయ్య, ముక్కు ఉగ్రనరసింహరెడ్డి, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, పీతల సుజాత, ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు, మాజీ ఎమ్మెల్యే వేదవ్యాస్ పాల్గొన్నారు.

మెటీరియల్ అందజేస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులకు స్టడీమెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-కొనకనమిట్ల

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు స్టడీమెటీరియల్‌ను ఆది ఆంధ్ర పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాయం కాశిరెడ్డి ఉచితంగా శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాత ఆయనను అభినందించారు. యుటిఎఫ్ జిల్లా కార్యవర్గసభ్యులు హైదర్ హాలీ మాట్లాడుతూ పేద విద్యార్థులకు స్టడీమెటీరియల్‌ను ఉచితంగా పంపిణీ చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారని అన్నారు. ఈ మెటీరియల్‌ను ఎంఇఒ బరిగే నరసింహారావు విద్యార్థులకు పంపిణీ చేశారు. కొనకనమిట్ల, రేగడపల్లి ప్రధానోపాధ్యాయులు సుజాత, రామాంజనేయులు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

కోల్డ్ స్టోరేజ్‌ని సందర్శించిన కెబిఆర్ కళాశాల విద్యార్థులు

కోల్డ్ స్టోరేజ్‌ని సందర్శించిన వ్యవసాయ కళాశాల విద్యార్థులు

ప్రజాశక్తి - సిఎస్ పురం

నెల్లూరు జిల్లా వరికుంటపాడు గ్రామంలో పువ్వాడి రాధాకృష్ణ కోల్డ్ స్టోరేజ్‌ని శుక్రవారం కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల్లో మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్దులు సందర్శించారు. ఈ సందర్భంగా వరికుంటపాడులో కోల్డ్ స్టోరేజ్‌లో శీతలీకరణ వ్యవస్థలు, గోడల నిర్మాణం గురించి కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీకాంత్ విద్యార్థులకు వివరించారు. వింజమూరు గ్రామంలో దాల్‌మిల్‌లో ప్రాసెసింగ్ కన్వేయర్ సిస్టమ్, ఆటోమేటిక్ గ్రేడింగ్ యూనిట్ గురించి వివరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్స్ శ్రీకాంత్, ఝాన్సి, విద్యార్దులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎక్సైజ్ శ్రీనివాసరావు

డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి-దర్శి

కమీషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు డ్రగ్ రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం కింద డ్రగ్స్ నిర్మూలనపై ఎక్సైజ్ శాఖ సహకారంతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్‌వి రమణ మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలన, యువత ఆరోగ్యాన్ని కాపాడుకోవడం దేశాభివృద్ధికి అవసరమని అన్నారు. ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె శ్రీనివాసరావు విద్యార్థులు జీవితంలో డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా సవివరమైన సూచనలు అందించారు. డ్రగ్స్ వద్దు అనే సందేశాన్ని సమాజంలో ప్రతి ఒక్కరికీ తెలియజేయాలని కోరారు. మాదక ద్రవ్యాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేశారు. ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ వారు డ్రగ్స్‌లోని హానికర స్వభావం గురించిన చిత్రాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో డాక్టర్ కె ప్రభుదాస్, డాక్టర్ ఎ నగేష్, డాక్టర్ జి వేణు, డాక్టర్ కె నరేష్‌కుమార్ డ్రగ్స్ వల్ల కలిగే హానికరమైన ప్రభావాలను వివరించారు.

సావిత్రీబాయి ఫూలే స్ఫూర్తితో మహిళలు చైతన్యం కావాలి

దర్శి కెజిబివిలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - దర్శి

సంఘ సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు, రచయిత్రి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన వ్యక్తి సావిత్రిబాయి అన్నారు. మహిళల జీవితాల్లో విప్లవాత్మకమైన చైతన్యం తీసుకువచ్చిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని అన్నారు. తాను అనుకున్న లక్ష్య సాధన కోసం చివరి శ్వాస వరకు శ్రమించారని గుర్తు చేశారు. సామాజిక పోరాట యోధురాలు సావిత్రిబాయి స్ఫూర్తిని కొనసాగించడమే మనం అర్పించే ఘన నివాళి అన్నారు. స్థానిక కస్తూరి గాంధీ బాలికల విద్యాలయం ఆవరణలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెజిబివి ప్రిన్సిపాల్ ఎర్రంశెట్టి అరుణ మాట్లాడుతూ మహిళల విద్య కోసం ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని ప్రతిభ కనబరిచిన వ్యక్తి సావిత్రిబాయిపూలే అని కొనియాడారు. ప్రతి ఏటా కెజిబివిలో సావిత్రిబాయి పూలే వేడుకలు జరుపుకుంటున్నామని తెలిపారు. కెజిబివి స్కూల్లో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. సావిత్రి బాయి పూలే మహిళల అభివృద్ధికి చేసిన కృషి అభినందనీయమని అన్నారు. ప్రకాశం జిల్లా బహుజన రచయిత ఎంఇఎఫ్ నాయకులు అట్లూరి రామారావు మాట్లాడుతూ విద్య కోసం గాంధీ విద్యాలయం, మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా రాష్ట్ర వ్యాప్తంగా జరపాలని కోరారు. ప్రతి సంవత్సరం జయంతి రోజును రాష్ట్రం పండుగగా నిర్వహించాలని కోరారు. సావిత్రిబాయిపూలే మహిళల విద్య కొరకు చేసిన సేవ ప్రతి ఒక్కరి హృదయాల్లో ఉండాలని అన్నారు. జనవరి 3న సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని అన్నారు. అనంతరం ఉపాధ్యా యులకు పెన్నులు, విద్యార్థినిలకు స్వీట్లు పంచి పెట్టారు. కార్యక్రమంలో కె కరుణమ్మ, ఎన్‌టి రత్నకుమారి, మెర్సినయాని, టి హేమలత, ఎస్‌కె మస్తాన్‌బి, టి ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సిఎస్.పురం : మండలంలోని అంబవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా పాఠశాలలో పని చేస్తున్న మహిళా ఉపాధ్యాయినిలను ఘనంగా సన్మానించారు. మహిళా ఉపాధ్యా యులు శిరీష, రుక్మిణి, రుక్సానాబేగంలను ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు మాట్లాడుతూ బాలికల విద్య పట్ల అనేక అవమానాలు ఎదుర్కొని, అణగారిన వర్గాల బాలికల కోసం విశేష కృషి చేశారని తెలిపారు. నేడు ఉన్నతమైన స్థానాల్లో ఉన్న మహిళలు ఆమె కృషికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో భాస్కర రావు. చాంద్‌బాషా, నాగూర్, విద్యార్థులు పాల్గొన్నారు.

తాళ్ళూరు : సావిత్రిబాయిపూలే నేటి మహిళలకు ఆదర్శమని ఎంఇఓ జి సుబ్బయ్య అన్నారు. మండలంలోని రాజానగరం ప్రాథమికోన్నత పాఠశాలలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు వై హనుమారెడ్డి అధ్యక్షతన జయంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ భారతదేశంలో మొదటి ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయిపూలే గుర్తింపు పొందారని అన్నారు. మహిళలు ప్రతి ఒక్కరు చదువుకొని ఆదర్శంగా ఉండాలని అన్నారు. సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వెలుగురుపాలెం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పోరంరెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. ఇతర పాఠశాలల్లో సావిత్రిబాయిపూలే జయంతి నిర్వహించారు.

అంబవరంలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సిబ్బంది

సావిత్రి బాయి పూలే జన్మదిన వేడుకల్లో ఎంఇఓ జి సుబ్బయ్య

రోడ్డుప్రమాదంలో భర్త మృతి.. భార్యకు తీవ్రగాయాలు

ప్రజాశక్తి - కురిచేడు

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన గురవారం రాత్రి చోటు చేసుకుంది. నంద్యాల జిల్లా పాణ్యం గ్రామానికి చెందిన తోట రామాంజి (26) తన అత్త గారు గ్రామమైన కురిచేడు మండలం పడమర నాయుడు పాలెం పంచాయితీలోని వివై కాలనీలో నివాసం ఉంటున్నారు. గురువారం రాత్రి తన భార్య తోట శ్రావణితో తన ద్విచక్ర వాహనంపై బయలుదేరి కురిచేడుకు వస్తుండగా కురిచేడుకు సమీపంలో కురిచేడు నుండి ఆవులమందకు వెళ్తున్న ట్రాక్టర్‌ను ఢీకొనడంతో భార్య, భర్తలకు తీవ్ర గాయలయ్యాయి. స్థానికులు 108కు సమాచారం అందచేయగా 108 సిబ్బంది చికిత్స నిమిత్తం దర్శి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే తోట రామాంజి మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి భార్య శ్రావణిని ఒంగోలు రిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతి చెందిన రామాంజి మృత దేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పచెప్పినట్లు ఎస్ఐ ఎం శివ తెలిపారు. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఘటనతో గ్రామంలో విషాదం నెలకొన్నది.

సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి- నిజాంపట్నం

తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయమని టిడిపి నేత అనగాని శివప్రసాద్ తెలిపారు. మండల పరిధిలోని బొర్రావారిపాలెంలో ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళల అభ్యున్నతికి, విద్యాభివద్ధికి ఎనలేని కషి చేశారన్నారు. కేసన శంకరరావు మాట్లాడుతూ సాంఘిక దురాచారాలు ప్రబలంగా ఉన్న రోజుల్లో సావిత్రి బాయి పూలే మహిళా అక్షరాస్యత గురించి పోరాడినట్లు తెలిపారు. ఆమె సేవలు భావితరాలకు ఆదర్శప్రాయమని కొనియాడారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను సన్మానించి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు కొలసాని రాము, ఎంఇఒలు శోభా చంద్, శేషు గోపాలం, బడుగు వెంకటనారాయణ, కోటేశ్వరరావు , సర్పంచి కేసన ముత్యాలమ్మ సోమయ్య, ఎంపిటిసిలు గుడారంకయ్య, సురేంద్ర, లుక్కా సోమేష్, ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

వేటపాలెం : మండల పరిధిలోని పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సావిత్రిబాయి పూలే జయంతినిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెడబలిమి శేఖరరావు, హిందీ ఉపాధ్యాయురాలు లలితా పరమేశ్వరి, స్టాఫ్ సెక్రటరీ బుద్ధి మోహన్‌రావు, ఉమ్మిటి వేణుగోపాలరావు, కర్ణ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మార్టూరు : మండల పరిధిలోని వలపర్ల గ్రామంలోనిశ్రీ నేతాజీ విద్యాసంస్థల ఆవరణలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షాహిరా బేగం,చ శ్రీ నేతాజీ విద్యాసంస్థల డైరెక్టర్ సయ్యద్ కరిముల్లా,ఉపాధ్యాయులు ల్గొన్నారు.

ఇంకొల్లు : ఇంకొల్లు మండలం ఇడుపులపాడులోని విద్య పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలులు వేసి నివాళుర్పించారు. ఈకార్యక్రమలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పిడపర్తి పేరి రెడ్డి , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిజాంపట్నంలో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

భట్టిప్రోలు : సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఎంపిపి డి.వి లలత కుమారి, జడ్‌పిటిసి ఉదయభాస్కరి, ఎంఇఒ నీలం దేవరాజు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకటరమణ, ఇఒపిఆర్‌డి ఊహారాణి, ఎఒ జలజ, ఎపిఒ శివపార్వతి, ఎపిఎం శ్రీమన్నారాయణ, నాయకులు మల్లేశ్వరరావు, ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

మేదరమెట్ల : సావిత్రిబాయి పూలే మహిళలకు విద్యను ప్రారంభించిన సాంస్కతిక యోధురాలని కొరిశపాడు సిపిడిఒ కృష్ణకుమారి తెలిపారు. దళిత బహుజన రిసోర్స్ ఆధ్వర్యంలో కొరిశపాడు అంబేద్కర్ నగర్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో డిబిఆర్ సి రీజినల్ కో ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, బుద్ధిష్ట్ జి. నాగేశ్వరరావు, ఎంపిపి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్. సుశీల, గుడిమెట్ల రత్నకుమార్, జి. ప్రకాశం, ఉపాధ్యాయురాలు, కె. శాంతి కుమారి , అంగన్‌వాడీ సూపర్ వైజర్ కె.ఇందిర, జ్యోతి అరుణ పాల్గొన్నారు.

సంతమాగులూరు : స్థానిక ప్రాథమిక పాఠశాలలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం, సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో 3,4,5 తరగతులు చదువుతున్న విద్యార్థులకు మండల స్థాయిలో సావిత్రి బాయి పూలే జీవిత చరిత్రపై టాలెంట్ టెస్ట్ నిర్వహించి విజేతకు సర్టిఫికెట్లు, మెమోంటోలు అందజేశారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలువేమవరపు కోటేశ్వరరావు, దినేష్ కుమార్, ప్రధానోపాధ్యాయులు దారా బాలయ్య, శేఖర్‌బాబు, పుల్లారావు, వలీఖాన్ పాల్గొన్నారు.

అద్దంకిలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న దాతలు

అద్దంకి : సింగరకొండ లోని గురుకుల స్కూల్ అండ్ కాలేజీలో ఏపీ ఎస్సీ ఎస్టీ బీసీ అండ్ మైనారిటీస్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194 వ జయంతి శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో తెలుగు, ఇంగ్లీషు మీడియంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థినులకు నగదు బహుమతులు. మెరిట్ సర్టిఫికెట్లు, మెమోంటోలు అందజేశారు. పరీక్షకు హాజరైన 100 మందికి విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం 26 మంది మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి మెమోంటోలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన నత్యాలు, పాటలు, సావిత్రిబాయి వేషధారణలు అతిథులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే జీవితంలో జరిగిన ఘటనలు, ఆమె సాధించిన విజయాలు, సేవలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ గాయత్రీదేవిచ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు జ్యోతి రమేష్ బాబు, విశ్రాంత ఆర్‌జెడి యు. దేవపాలన, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు చెన్నూపాటి రామాంజనేయులు, సిపిఎం నాయకులు, సాహిత్య విశ్లేషకులు అన్నంనేని వెంకటరావు, విశ్రాంత ఉపాధ్యాయుడు, చారిత్రక పరిశోధకులు విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, ఐక్యవేదిక ట్రెజరర్ చెన్నుపల్లి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-బాపట్ల

విద్యార్థులు ఏకాగ్రతతో సాంకేతిక విద్యలో నూతన ఒరవడిని సష్టిస్తూ అంతర్జాతీయ స్థాయి శాస్త్రవేత్తలుగా ఎదగాలని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. బాపట్ల పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల్లోని పదునైన ఆలోచనలతో ప్రతిభతో కూడిననైపుణ్యాలను వెలిక ితీసేందుకు ఈ విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడ తాయన్నారు. విద్యార్థులను ఇంజినీర్లుగా, వైద్యులుగా, శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు. ప్రపంచంలోని ప్రతీది సైన్స్ పైనే ఆధారపడి ఉందన్నారు. అరచేతిలో ప్రపంచవ్యాప్త సమాచారం మన ముందున్న సంగతిని ప్రతి ఒక్కరూ గుర్తెర గాలన్నారు. జిల్లాలో ఇంకా మూఢనమ్మకాల పట్ల ప్రజలు ఆకర్షితు లవుతున్నారన్నారు. వాటిని విడనాడి విజ్ఞానాన్ని నమ్ముకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంజినీర్లు, వైద్యులు ప్రపంచ దశా దిశనే మారుస్తున్నారని, ఆ దిశగా జిల్లా విద్యార్థులు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. తొలుతసర్ సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. సదరన్ ఇండియా సైన్స్ ఫెస్ట్ కార్యక్ర మానికి శ్రీకారం చుట్టిన ఉపాధ్యాయులకు నరేంద్ర వర్మ అభినందనలు తెలిపారు. జిల్లా నుండి మొత్తం 25 మండలాల నుండి 175 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ ప్రదర్శనలో పాల్గొని మొత్తంగా 75 ప్రాజెక్టులను ఏర్పాటుచేసి సులభతరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం,ఉప విద్యాశాఖ అధికారులు ఎ.శ్రీనివాసరావు, జి.వెంకటేశ్వర్లు, ఎంఇఒలు డి.ప్రసాదరావు, నిరంజన్, జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజశ్రీ, సైన్స్ కో ఆర్డినేటర్లు ఎ. శ్రీనివాస రావు, పవని భాను చంద్ర, వై.వై.రావు,సికిందర్ మీర్జాన్, వివిధ మండలాల ఎంఇఒలు ప్రధానోపాధ్యాయులు, టిడిపి పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షుడు వడ్లమూడి వెంకటేశ్వం ొరావు, జనసేన కర్లపాలెం అద్యక్షుడు శ్రీకష్ణ,కారుమూరి అంజనేష్ తదితరులు పాల్గొన్నారు.

సైన్సు ప్రాజెక్టులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

సిడిని ఆవిష్కరిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రతి మొక్కలోనూ ఔషధగుణం

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాశక్తి-అద్దంకి

ఐఇఇఆర్‌డి స్వచ్ఛంద సేవా సంస్థ తయారు చేసిన ఔషధ మొక్కలపై అవగాహన సిడిని ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్‌లో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రకృతిలోని ప్రతి మొక్క తనదైన ఔషధ గుణాలను కలిగి ఉంటుందన్నారు. ఈ సిడి ప్రకతి వైద్యం గురించి అవగాహన పెంచడమే కాకుండా మన ఆరోగ్యాన్ని సమర్థవంతంగా కాపాడుకోవడానికి ఆచరించదగినటువంటి మార్గాలను చూపుతుందని తెలిపారు. భారతీయ సాంప్రదాయం ప్రకారం ప్రకతి మనకు అవసరమైన అన్ని వనరులను అందిస్తుందని తెలతిపారు. ప్రత్యేకంగా ఔషధ మొక్కలు మన ఆరోగ్యానికి, పర్యావరణానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. ఐఇఇఆర్‌డి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు కిరణ్ చంద్ మాట్లాడుతూ ప్రజలకు అవగాహన పెంచడానికి మరియు ఔషధ మొక్కల సంరక్షణకు ఈ సిడిని రూపొందించినట్లు తెలిపారు. ఆయుర్వేద వైద్య నిపుణులు పద్మజాతి, ఆయుష్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ జోన్‌- 3 డాక్టర్ ఆర్ శకుంతల, ఆయుర్వేదం ఎమ్‌డి డాక్టర్ కరుణాకర్, ఆయుర్వేదం ఎమ్‌డి, కేరళ ఆయుర్వేద వైద్య నిపుణులు అనీబ్ 100 ఔషధ మొక్కలు ఉపయోగాలు, వాటి పెంపకం గురించి సిడిలో తెలియ జేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర్,కంతేటి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అద్దంకిలో నేత్రదానం

ప్రజాశక్తి- అద్దంకి

అద్దంకిలోని ఆర్‌టిసి కాలనీలో నివాసముంటున్న కొలిశెట్టి మల్లికార్జునరావు (77) వయో భారంతో శుక్రవారం మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను రోటరీ నేత్రదాన డైరెక్టర్ చుండూరి మురళీ సుధాకరరావు సంప్రదించి నేత్రదాన ప్రాముఖ్యత గురించి వివరించారు. నేత్రదానానికి ఒప్పించారు. పెదకాకాని శంకర నేత్రాలయానికి సమాచారం అందించాడు. డాక్టర్ చింతల్ బందం అద్దంకి వచ్చి మలికార్జునరావు కార్నియాలు సేకరించి శంకర నేత్రాలయానికి తరలించారు. నేత్ర దానం చేసి ఇద్దరి జీవితాలకు వెలుగునిచ్చిన మతుడి కుటుంబ సభ్యులను రోటరీ అధ్యక్షులు వీరయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య, సందిరెడ్డి శ్రీనివాస రావు, కాకర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేడు సంతమాగులూరులో గ్రీవెన్స్

ప్రజాశక్తి- సంతమాగులూరు : సంతమాగులూరు రెవెన్యూ కార్యాలయం ఆవరణలో శనివారం ఉదయం 10 గంటలకు ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు తహశీల్దారు రవిబాబు తెలిపారు. ఈ గ్రీవెన్స్‌లో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ వెంకట మురళి పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు తమ సమస్యపై గ్రీవెన్స్‌లో అర్జీలు అందజేసి పరిష్కరించుకోవాలని తహశీల్దారు కోరారు.

మొక్కుబడిగా మండల సమావేశం

ప్రజాశక్తి బల్లికురవ : మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన ఎంపిటిసిలు, సర్పంచులు అధికారులు చదివిన నివేదికలను విన్నారు. ఒక్క సమస్యపై ప్రశ్నించిన దాఖలాలు లేవు. అభివద్ధి గురించి అనే అడిగి తెలుసుకునే ప్రయత్నం కూడా చేయడం లేదు. కొంతమంది ప్రజా ప్రతినిధుల పరిస్థితి సమావేశానికి వచ్చాం. సంతకాలు చేసాం. చదివిన నివేదికలు అన్నట్లు ఉంది. ఈ సమావేశంలో డిపి బడుగు శ్రీలక్ష్మి, ఎంపిడిఒ కుసుమకుమారి, తహశీల్దారు రవి నాయక్, సిడిపిఒ సుధ,ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి, ఎఒ కుమారి, శ్రీనివాసరావు, జడ్‌పిటిసి అంజలి, మండల కో ఆప్షన్ మెంబర్ శ్రీను వలి, ఎంపిటిసిలు, సర్పంచులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భట్టిప్రోలు ఎఒగా లక్ష్మీ ప్రసన్న

ప్రజాశక్తి- బట్టిప్రోలు : భట్టిప్రోలు ఎఒగా కారంకి లక్ష్మీ ప్రసన్న శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. లక్ష్మీ ప్రసన్న అమతలూరు ఎఒగా పనిచేస్తూ ఇన్‌ఛార్జి ఎఇగా ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎఒగా పనిచేస్తున్న గొల్లపోతు పేరయ్య ఉదోగ్యోన్నతిపై ఏలూరు జిల్లా విజిలెన్స్ శాఖకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మీరయ్యను వ్యవసాయశాఖ సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో విఒఎలు రజిని, రత్నరాజు, రమేష్, మైత్రేయి తదితరులు పాల్గొన్నారు.

'సెయింట్ ఆన్స్' విద్యార్థుల ప్రతిభ

ప్రజావక్తి-వేటపాలెం : జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో తమ కళాశాల జట్టు విన్నర్స్‌గా నిలిచినట్లు సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల సెక్రటరీ వనమా రామకష్ణారావు, కళాశాల కరస్పాండెంట్ ఎస్. లక్ష్మణరావు తెలిపారు. గుంటూరులోని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కళాశాల కలర్డియో సందర్భంగా ఇటీవల జాతీయ స్థాయిలో వాలీబాల్ పోటీలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ పోటీల్లో మొత్తం 20 జట్లు పోటీ పడినట్లు తెలిపారు. ఫైనల్ మ్యాచ్‌లో సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ జట్టు గుంటూరుకు చెందిన ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి జట్టుపై వరుస సెట్‌లలో గెలిచి విన్నర్స్‌గా నిలిచినట్లు తెలిపారు. విజేతలు ఆర్.రమణ, జి.తేజారెడ్డి, జి. మైఖెల్, కె. సన్ని, కె. సాయి కుమార్, కె. డేని, డి. చంద్ర శేఖర్, కె. ఆంద్రూస్, టి. నాని, జి. సాయి కష్ణ. యన్. చంద్ర శేఖర్, యం. రేవంత్‌ను ప్రత్యేకంగా అభినంది ంచారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధాన అధ్యాపకుడు కె. జగదీష్ బాబు, వ్యాయామ ఉపాధ్యాయుడు అన్నం శ్రీనివాసరావు అభినందించారు.

రెవెన్యూ సదస్సులలో

రైతుల సమస్యలను పరిష్కరించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి

ప్రజాశక్తి-కొత్తపట్నం

రెవెన్యూ సదస్సులలో ప్రభుత్వం పేదలు, రైతుల సమస్యలను పరిష్కరించే విధంగా నిర్దిష్ట చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు కొత్తపట్నంలో భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు దఫాలుగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందన్నారు. సదస్సులలో పెండింగ్ లో ఉన్న భూమి, ఇతర రెవెన్యూ సమస్యలు పరిష్కారమవుతాయని ఆశించామని, కానీ గ్రామసభలు తూతూమంత్రంగా నిర్వహిస్తూ, ఉపన్యాసాలు, కొన్ని రకాల సర్టిఫికెట్ల మంజూరుకే పరిమితమవుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు సంబంధించిన అనేక రెవెన్యూ సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. భూమి లేని వ్యవసాయ కార్మికులు అనేక చోట్ల ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్నారని, వారు అనేకసార్లు రెవెన్యూ అధికారులకు అర్జీలు సమర్పించుకున్నప్పటికీ వారికి భూహక్కు పత్రాలు ఇవ్వడం లేదన్నారు. సొంత భూములు కలిగిన రైతులకు చాలామందికి పట్టాదారు పాస్ పుస్తకాలు లేవన్నారు. వారసత్వంగా భూమి పొందిన వారికి కూడా పాస్ పుస్తకాలు మంజూరు చేయడం లేదన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను నిర్దిష్ట కాల పరిమితులలో పరిష్కరించడానికి ప్రభుత్వం కార్యాచరణను ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం కొత్తపట్నం మండల కార్యదర్శి సూర్ని స్వామిరెడ్డి, పట్టపు ప్రకాశం, చలపతిరెడ్డి, యానాది పాల్గొన్నారు.

శాస్త్రీయ విషయాలపై మక్కువ పెంచుకోవాలి

- భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలి
- జిల్లా సైన్స్ ఫెయిర్ ప్రారంభించిన డిఇఒ కిరణ్ కుమార్

మాట్లాడుతున్న డిఇఒ కిరణ్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

శాస్త్రీయ విషయాల పట్ల విద్యార్థులు మక్కువ పెంచుకొని భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా ఎదగాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.కిరణ్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక మంగమూరు డొంకలోని ఒంగోలు పబ్లిక్ స్కూల్ లో జరిగిన జిల్లా వైజ్ఞానిక సదస్సును సందర్శించి విద్యార్థులను అభినందించారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల ఎగ్జిబిట్స్ ప్రదర్శనకు ఉంచారు, అనంతరం ఎగ్జిబిషన్‌ను తిలకించేందుకు విచ్చేసిన విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ఎగ్జిబిట్స్ పనితీరును వివరించారు, అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ చిన్న నాటి నుంచి విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించేందుకు జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయన్నారు. విద్యార్థులలోని నైపుణ్యాలను వెలికి తీయటమే వైజ్ఞానిక ప్రదర్శనల లక్ష్యమన్నారు. జిల్లాలోని 38 మండలాల నుంచి మూడు విభాగాలలో ఈ సదస్సును నిర్వహించడం జరిగిందన్నారు. పాఠశాల స్థాయి, మండల స్థాయి జిల్లా స్థాయిలో వైజ్ఞానిక సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఒ శామ్యూల్ జాన్, ఎంఈఓ లు కిషోర్ బాబు, చంద్రమౌళేశ్వరరావు, డిస్టిక్ సైన్స్ ఎగ్జిబిషన్ ఆఫీసర్ రమేష్ బాబు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అయ్యపరెడ్డి

విద్యుత్ బస్సుల నిర్వహణ ఆర్టీసీకే..

- ప్రైవేట్ పెత్తనంతో ఆర్టీసి కనుమరుగు - 7న విజయవాడలో రాష్ట్ర సదస్సు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విద్యుత్ బస్సుల నిర్వహణ ప్రైవేట్ కాకుండా ఎపిఎస్ ఆర్టీసికే ఇవ్వాలని స్టాఫ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అయ్యపరెడ్డి డిమాండ్ చేశారు. ఒంగోలు సిఐటియు జిల్లా కార్యాలయంలో ఈనెల 7న ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కమిటీ ఆధ్వర్యంలో విజయవాడ లో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.అయ్యపరెడ్డి మాట్లాడుతూ విద్యుత్ బస్సుల నిర్వహణ ఆర్టీసికే ఇవ్వాలని, ప్రైవేట్ వారికి ఇవ్వరాదన్నారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస రావు మాట్లాడుతూ చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసుకునే అవకాశం ఆర్టీసికి ఉందని, విద్యుత్ బస్సులన్ని ఆర్టీసికే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ ప్రైవేట్ విద్యుత్ బస్సుల పథకం ఇండియన్ మానిటైజేషన్ పైప్ లైన్‌లో భాగమేనన్నారు. ఆర్టీసి ఉద్యోగులందరూ ఐక్యంగా ఈ విధానాలను తిప్పి కొట్టాలని కోరారు. సమావేశంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ జిల్లా కార్యదర్శి బంకా సుబ్బా రావు, జిల్లా ఉపాధ్యక్షులు అల్లాడి సుబ్బా రావు, ఒంగోలు డిపో కార్యదర్శి ఉదయగిరి హరిబాబు పాల్గొన్నారు.

ఒంగోలులో భూకబ్జాల లెక్కలు తేల్చండి

- నకిలీ స్టాంపుల కుంభకోణంపై విచారణ జరగాలి
- అర్హులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలి
- రీజనల్ రెవెన్యూ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్‌లో దామచర్ల డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

గత వైసిపి ప్రభుత్వంలో ఒంగోలు నగరంలో జరిగిన భూ కబ్జాల లెక్కలు తేల్చాలని, సిట్‌ను మ సిట్టు మళ్లీ రీ ఓపెన్ చేయాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు కోరారు. నకిలీ స్టాంపుల కుంభకోణంపై లోతైన విచారణ చేపట్టి భూ అక్రమార్కుల భరతం పట్టాలని ఆయన మంత్రులను కోరారు. శుక్రవారం విజయవాడలో జరిగిన రీజనల్ రెవెన్యూ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే పలు విషయాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో ఒంగోలులో నకిలీ స్టాంపుల కుంభకోణం రాష్ట్రవ్యాప్తంగా సంచలన సృష్టించిందన్నారు. భూ కబ్జాలు అవలీలగా చేశారని, మున్సిపల్ స్థలాలను దర్జాగా కబ్జా చేశారన్నారు. ఈ విషయంపై సిట్ వేసినా పెద్దగా ప్రయోజనం లేకుండా పోయిందని, మళ్లీ సిట్‌ను రీఓపెన్ చేయాలన్నారు. భూ కబ్జాలపై లోతైన విచారణ చేపట్టాలని, తద్వారా ప్రభుత్వ స్థలాలు కబ్జాదారుల నుండి విముక్తి కలుగుతాయన్నారు. నకిలీ స్టాంపులు వ్యవహారం పై క్షుణ్ణంగా విచారణ చేపట్టి అర్హులకు న్యాయం చేయాలని కోరారు. గతంలో ఇచ్చిన 18వేల జగనన్న ఇళ్ళ పట్టాల్లో 80 శాతం అనర్హులే ఉన్నారన్నారు. విచారణ చేపట్టాలి అనర్హులను తొలగించి, అర్హులకు ఇళ్ల పట్టాలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మంత్రులను కోరారు. సమావేశంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రెవెన్యూ శాఖమంత్రి అనగాని సత్య ప్రసాద్, సిసిఎల్ఏ సిసోడియా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

రెడ్డి హాస్టల్ సందర్శన

ప్రజాశక్తి- ఒంగోలు సబర్బన్

నగరంలోని మామిడిపాలెం ఒకటో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు వద్ద ఉన్న రెడ్డి హాస్టల్‌ను వైసీపీ జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి శుక్రవారం సందర్శించారు. అక్కడ ఉన్న వసతి, సౌకర్యాలు గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ విద్యార్థులకు కావలసిన అన్నీ సౌకర్యాలు ఏర్పాటుకు తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు. త్వరలోనే పనులు మొదలుపెడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రెడ్డి జన అభ్యుదయ సంఘం నాయకులు పాల్గొని బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట మురళి

మహిళల జీవనోపాధికి చర్యలు

కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మహిళల జీవనోపాధి పెరుగుదలకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకటమురళి కోరారు. వివిధ శాఖల అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. జీవనోపాధి పథకం అనుసంధానంతో మహిళల ఆర్థిక అభివద్ధికి బాటలు వేయాలని కలెక్టర్ చెప్పారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ సమర్థంగా చేపట్టాలన్నారు. వారి జీవనోపాధి వద్ధికి అధికారులు సహకరించాలన్నారు. పాడి గేదెల పథకం కింద పొదుపు సంఘాల మహిళలకు పాడి గేదెలు పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు మండలాల వారీగా లబ్ధిదారుల ఎంపిక వేగంగా పూర్తి చేయాలన్నారు. గేదెల కొనుగోలు ప్రక్రియ పక్కాగా చేపట్టాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్‌గౌడ్, డిఆర్‌డిఎ పీడీ పద్మ, డిపిఒ ప్రభాకర్ పాల్గొన్నారు.

కనీస వేతనాలు అమలు చేయాలని ధర్నా

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

మున్సిపాలిటీల లో పనిచేసే ఇంజనీరింగ్ ఆప్కాస్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ , ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం కార్మికులు కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం గత సంవత్సరం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా 17 రోజులు సమ్మె చేస్తే హెల్త్ అలవెన్స్ కలుపుతూ ప్రభుత్వం జీవో ఇచ్చిందన్నారు. ఏళ్ల తరబడి పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. జీవో నెంబర్ 36 ప్రకారం ఇంజనీరింగ్ కార్మికులకు రూ.21 వేల కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని, పార్కుల్లో పనిచేసే కార్మికులకు కూడా పారిశుద్ధ్య కార్మికులకు ఇచ్చే వేతనాన్ని అమలు చేయాలని, వర్క్ ఇన్స్పెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లకు వేతనాలు పెంచాలని, స్కిల్డ్, సెమిస్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని కోరారు. ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టకపోతే కార్మికులందరినీ ఐక్యం చేసి కొత్త సంవత్సరంలో మరో పోరాటానికి సన్నద్ధమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు టీ విజయమ్మ, కే వెంకట్రావు, జాలయ్య, శ్రీదేవి, శివమ్మ , రమేష్ , నరసింహ, ఇంజనీరింగ్ విభాగం కార్మికులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న కార్మికులు

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే

- ఆమె జయంతిని బాలికా అక్షరాస్యతా దినోత్సవంగా ప్రకటించాలి
- కెవిపిఎస్ సదస్సులో వక్తలు పిలుపు

నివాళులర్పిస్తున్న ఐద్వా నాయకులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

చదువుల తల్లి సావిత్రి భాయి పూలే జయంతిని బాలికా అక్షరాస్యత దినోత్సవంగా పాలకులు ప్రకటించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఒంగోలు, ఎల్‌బిజి భవనంలో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం నిర్వహించారు. తొలుత సావిత్రిభాయి పూలే చిత్రపటానికి ఎపిసిపి డిసిఎల్ఇ డిఇ సుధీర్ బాబు, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రఘురామ్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహనీయుడు మహాత్మా జ్యోతిభాపూలే ప్రబోధించిన కషిని ఆ కాలంలోనే ఆచరించిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. త్యాగం, సేవ, క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరుగా నిలిచిన భారతీయ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రి భాయి పూలే అని తెలిపారు. డిఇ సుధీర్‌బాబు, కంకణాల రమాదేవి మాట్లాడుతూ నిరక్షరాస్యులైన సావిత్రికి తన భర్తనే మొదటి గురువుగా విద్యా జ్ఞానం నేర్పి సామాజిక ఉద్యమకారిణిగా తీర్చిదిద్దారన్నారు. రజక వతిదార్ల సంఘం జిల్లా కార్యదర్శి రాయల మాలకొండయ్య, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు అట్లూరి రాఘవులు మాట్లాడుతూ సావిత్రిభాయి పూలే స్ఫూర్తితో ప్రజల్ని చైతన్యపరచాలన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వి. మోజేష్, జిల్లా కమిటీ సభ్యులు బ్రహ్మయ్య, నారాయణ, రజక వత్తిదారుల సంఘం జిల్లా నాయకులు శ్రీను, కౌలు సంఘం జిల్లా కార్యదర్శి వి. బాలకోటయ్య ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

సత్యనారాయణపురంలో..

సనాతన సాంప్రదాయాలపై సమరం సాగించడమే సావిత్రిబాయి పూలేకి అర్పించే ఘనమైన నివాళి అని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి తెలిపారు. స్థానిక సత్యనారాయణపురంలో చదువుల తల్లి సావిత్రి భాయి పూలే జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. తొలుత సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఐద్వా సీనియర్ నాయకురాలు బత్తుల. రంగమ్మ పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ఐద్వా నాయకురాలు కె.రాజేశ్వరి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఐద్వా ఒంగోలు నగర కార్యదర్శి జి. ఆదిలక్ష్మి, నాయకులు జి కళ్యాణి, ఎస్ .ఇంద్రజ్యోతి, పి.లక్ష్మి, కె.పద్మ, బి.ఉష, కె. శ్రీలత, ఏ సత్యవతి, కె.సీతమ్మ, ఎన్.కుసుమ, ఎస్కె నాగూర్, జి.గురువర్ధిని, డి.పద్మ, పాల్గొన్నారు.